


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి - రూ.40 వేల కోట్ల ఇసుక దోపిడీని సాక్ష్యాధారాలతో బట్టబయలు చేశాను. కరెంట్ ఛార్జీల పెంపు, నిరుద్యోగం, అన్నదాత కష్టాలు, బడుగు వర్గాలపై దాడులు, ప్రభుత్వ పన్నుల బాదుడుపై ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రం నుంచే నిలదీశాను. అందుకే నాపై కక్షగట్టి అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతిమంగా ప్రజాస్వామ్యం గెలవడం ఖాయం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**సీఐడీ చీఫ్ సంజయ్‌పై చర్యలు తీసుకోండి**
కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఎంపీ రామ్మోహన్ నాయుడు ఫిర్యాదు 3

**రాజన్నదొర అవినీతిని ప్రజాక్షేత్రంలో ఎండగడతా!**
- ధారు నాయక్ 7

భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త **స్వామినాథన్ కన్నుమూత** 14


# నిన్ను భరించలేం జగన్!



గోబెల్స్ ప్రచారం అనే పదం దాదాపు అందరూ వినే ఉంటారు. అయితే గోబెల్స్ ఏం ప్రచారం చేశాడో, ఏమని ప్రచారం చేశాడో, ఎలా ప్రచారం చేశాడో నేటి తరానికి తెలియదు. తెలిసే అవకాశమూ లేదు. కానీ నాటి గోబెల్స్ ప్రచారాన్ని నేటి తలదన్నేలా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రచారం హోరెత్తిస్తూ.. నయా గోబెల్స్‌లా మారారనడంలో ఎలాంటి సందేహమూ లేదు. నాడు ప్రతిపక్ష నేతగా, నేడు ముఖ్యమంత్రి హోదాలో అతను చేస్తున్న అసత్య ప్రచారాలు నిజమేనేమో అనిపించేలా ఉన్నాయి. చంద్రబాబు నాయుడు యువతకు శిక్షణ అందించేందుకు 42 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిల్లో రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. కేంద్రాలున్నాయి, ఆయా కేంద్రాల్లో శిక్షణ పొందిన విద్యార్థులున్నారు, వారిచ్చిన సర్టిఫికెట్లూ ఉన్నాయి. కానీ అసలు కేంద్రాలే ఏర్పాటు చేయకుండా అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపిస్తున్నారు. మరోవైపు, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కోసం సెంటు భూ సేకరణ జరగలేదు. రోడ్డు నిర్మాణమూ జరగలేదు. కానీ రోడ్ నిర్మాణంలో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారంటూ గగ్గోలు పెడుతున్నారు. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చెబుతూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తూ, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు.

సీపీఎస్ రద్దు, మద్య నిషేధం, ఏటా జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హోదా లాంటి అంశాలపై ఇచ్చిన హామీలు కావచ్చు, కోడికత్తి, బాబాయి బాత్రూం మర్డర్, డీఎస్పీల ప్రమోషన్స్, పింక్ డైమండ్ లాంటి ఆరోపణలూ కావచ్చు. ఏదైనా ఒక పచ్చి అబద్ధాన్ని నిజం అనేలా నమ్మించి జనాలను మోసం చేయడంలో నయా గోబెల్స్ జగన్ రెడ్డిని మించిన వారు లేరు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రతిపక్షంలో ఉండగా అబద్ధాలతో, తన అనుకూల మీడియాతో హోరెత్తించి ప్రజల్ని నమ్మేలా చేశారు. అధికారంలోకి వచ్చాక కూడా అదే స్థాయిలో అబద్ధపు ప్రచారాలను నమ్ముకున్నారు. అతని అబద్ధాలు ఏ స్థాయికి చేరాయంటే తన తండ్రి ఫోటో వేసుకుని, తన భార్య ఛైర్మన్ కుర్చీలో కూర్చుని నడిపిస్తున్న సాక్షి మీడియా తనది కాదంటూ.. తనకి మీడియా లేదు అంటూ ప్రతి సభలోనూ ప్రజల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తుంటారు. తాను ప్రతి రోజూ సభలు సమావేశాలు నిర్వహించే తాడేపల్లి రాజప్రాసాదమూ తనది కాదు అంటారు. తాజాగా 'వై ఏపీ నీడ్స్ జగన్' నినాదంతో ప్రజల్లోకి వెళ్ళనున్నట్లు ప్రకటించడం అత్యంత హాస్యాస్పదం. జగన్‌రెడ్డి మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలో ప్రజలకు వివరించాలని తాజాగా పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. అసలు రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి?

- మిగతా 2లో..

## వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనను... జగన్ రెడ్డి దుర్మార్గాలను ఎండగట్టిన కాగ్: అశోక్‌బాబు

- అసెంబ్లీలో సమాధానం కూడా చెప్పకుండా తప్పించుకున్నారు
- రాష్ట్ర నాశనానికి జగన్‌రెడ్డి కంకణం కట్టుకున్నాడనేందుకు కాగ్ నివేదికలే సాక్ష్యం
- వైసీపీ ప్రభుత్వానికి కాగ్ అన్నా, న్యాయస్థానాలన్నా, ఎఫ్ఆర్‌బీఎం యాక్ట్ అన్నా లెక్క లేదు.
- ఏ చట్టాలు... ఎవరూ తమనేమీ చేయలేరన్న దుర్మార్గపు విధానాలతో ముందుకెళుతున్నారు
- వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటును తీవ్రంగా తప్పుపట్టిన కాగ్

4

ఉన్న స్కిల్ సెంటర్లు లేవంటున్నారు..
లేని రింగురోడ్డులో లబ్ధి జరిగిందంటున్నారు..

## అంతా జగన్మాయ!

4

## సత్యం వధ.. ధర్మం చెర

- అధికారాన్ని వాడుకుంటూ చంద్రబాబుపై అవినీతి మచ్చ మోపే ప్రయత్నం
- ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమంగా గెలిచేది ధర్మమే
- చంద్రబాబు బయటకు వచ్చే వరకు పోరాటం ఆగదంటూ 16వ రోజూ హోరెత్తిన శ్రేణులు

8



## లోకేష్ యువగళం పునఃప్రారంభం వాయిదా

### పార్టీ నేతల విజ్ఞప్తి మేరకు నిర్ణయం

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పునఃప్రారంభ తేదీ వాయిదా పడింది. చంద్రబాబు అరెస్టు, అనంతర పరిణామాల నేపథ్యంలో ఈనెల 9న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిపివేసిన విషయం తెలిసిందే. దాదాపు 20 రోజుల తర్వాత ఈ నెల 29న రాత్రి 8.15 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. కానీ, అక్టోబర్ 3న స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకి సంబంధించి సుప్రీం కోర్టులో వాదనలు ఉన్నందున

- మిగతా 2లో..



ఐఆర్ఆర్‌పై ప్రభుత్వ వాదన మొత్తం..

## అసత్యాలు.. అభూత కల్పనలే

- విభజనానంతర ఏపీలో ఎన్నికలు జరక్కముందే భూమి కొనుగోలుకు హెరిటేజ్ బోర్డు నిర్ణయం
- ఈ వాస్తవం తెలిసినా తొక్కిపట్టిన సీఐడీ
- గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం హెరిటేజ్ సంస్థ భూమిలో 23 శాతం సేకరణలో పోతుంది
- లోకేష్ లబ్ధి పొందేలా అలైన్‌మెంట్ అనేది కుట్రపూరిత ఆరోపణ మాత్రమే
- 2016 లోనే కుట్ర అంతా తెలుసన్న ఆళ్ల 2022 వరకు ఎందుకు నోటికి కుట్లు వేసుకున్నాడు?
- అసెంబ్లీలో పేర్ని నానిది పిచ్చి వాగుడు
- రింగ్ రోడ్ నగరం మధ్యగుండా వెళితే తప్పేంటి అంటూ వింతవాదనతో నవ్వుల పాలవుతున్న సీఐడీ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలు వివరించిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి

5,6

# నిన్ను భరించలేం జగన్!

(మొదటి పేజీ తరువాయి)

**అన్న క్యాంటీన్లు:** పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. కేవలం రూ.5కే కడుపు నిండా అన్నం పెట్టారు. అలాంటి వ్యవస్థపై నిందలేశారు. అన్న క్యాంటీన్లను త్వరలోనే తెరుస్తామని చెప్పి ఆ భవనాలన్నింటినీ పాడుబెడుతూ పేదల కడుపు నింపే వ్యవస్థను సర్వనాశనం చేసినందుకు జగన్‌రెడ్డి మళ్లీ రాష్ట్రానికి కావాలా?

**జాబ్ క్యాలెండర్:** ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాను.. అధికారంలోకి వచ్చాక ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తా.. అంటూ ఎన్నికలకు ముందు ఊరించి, యువతతో ఓట్లు వేయించుకుని నాలుగున్నరేళ్లలో ఒక్కటంటే ఒక్క జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. స్వయం ఉపాధికి అండగా నిలిచే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి యువతను మోసం చేసినందుకు జగన్‌రెడ్డిని రాష్ట్రం కోరుకుంటోందా?

**ప్రత్యేక హోదా:** కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తా. ఉద్యోగాల విప్లవం తీసుకొస్తా అని హోరెత్తించారు. అధికారంలోకి వచ్చాక తన అవినీతి కేసుల నుండి బయటపడేందుకు కేంద్రానికి తలొంచారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఊసే లేకుండా చేసి రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేసినందుకా జగన్ రెడ్డిని కోరుకుంటోంది?

**పోలవరం:** రాష్ట్రానికి జీవనాడిగా నిలిచే పోలవరం ప్రాజెక్టుకు నాలుగున్నర సంవత్సరాల్లో పైసా ఖర్చు చేయలేదు. గతంలో జలయజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేసిన జగన్మోహన్‌రెడ్డి, ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు మొత్తాన్ని పాడుబెట్టాడు. కేంద్రాన్ని కనీసం నిధుల కోసం గట్టిగా నిలదీయకుండా రాష్ట్రంలోని రైతాంగాన్ని దగా చేసినందుకా మళ్లీ రావాలి?

**అమరావతి:** ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను. ఇక్కడే ఉంటానని చెప్పి నమ్మించి అమరావతి రాజధానితో మూడు ముక్కలాట ఆడుతున్నారు. అమరావతిలో వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టుల్ని నట్టేట వదిలేశారు. అమరావతి రైతులకు కౌలు చెల్లించకుండా కుట్ర చేశారు. రాజధానిలో పేదలకు కట్టించిన వేలాది ఇళ్లు కూడా పంచకుండా పాడుచేస్తున్నందుకా జగన్ రెడ్డిని ప్రజలు కోరుకుంటారు?

**మద్య నిషేధం:** పేదల జీవితాలను నాశనం చేస్తున్న మద్యాన్ని నిషేధించి తీరుతాను.నిషేధించిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడుగుతాను అని హోరెత్తించారు. అధికారంలోకి వచ్చాక మద్యనిషేధం హామీని నిషేధించారు. భవిష్యత్ మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి పాతిక వేల కోట్లు అప్పు తెచ్చుకున్నారు. సొంత మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. మద్యం కాంట్రాక్టుల్లో కమిషన్ల రూపంలో రూ.40వేల కోట్లు దిగమింగినందుకా జగన్‌రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారు?

**సీపీఎస్ రద్దు:** అన్నా.. సీపీఎస్ గురించి మర్చిపోండి. మనం అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో రద్దు చేసేస్తా అని ఆ రోజు పాదయాత్రలో హోరెత్తించిన జగన్మోహన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చి 52నెలలు అయినా ఇంత వరకు రద్దు చేయలేదు. పైగా, అవగాహన లేక హామీ ఇచ్చామని తప్పించుకునే ప్రయత్నంచేసి ఉద్యోగుల్ని మోసం చేసినందుకా ప్రజలు జగన్‌రెడ్డిని కోరుకునేది?

**పెట్రోల్, డీజిల్ పన్నులు:** 2019 మార్చిలో పెట్రోల్ రూ.76, డీజిల్ రూ.68ఉండగా..దేశంలో ఏపీలోనే పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయంటూ జగన్మోహన్‌రెడ్డి నానా యాగీ చేశాడు. కానీ అధికారంలోకి వచ్చాక వ్యాట్ సవరించారు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినా రాష్ట్రం తరఫున తగ్గించేదే లేదు అంటూ తన మంత్రిమండలిలోని మంత్రితో ప్రకటించారు. ప్రస్తుతం పెట్రోల్ రూ.112, డీజిల్ రూ.103తో దేశంలోనే అత్యధికం చేశారు. వంట గ్యాస్‌పై కూడా వ్యాట్ 14 శాతం నుండి 24 శాతానికి పెంచిన జగన్‌రెడ్డిని మళ్లీ రావాలని కోరుకుంటారా?

**పన్నుల బాదుడు:** గతంలో ఎన్నడూ లేని విధంగా చెత్త పన్ను, మరుగుదొడ్డి పన్ను, ఖాళీ స్థలంపై పన్ను, అద్దె ఆధారంగా ఇంటి పన్ను వేశారు. పోల్ ట్యాక్స్, బోర్డు ట్యాక్స్ అంటూ పన్నుల బాదుడుతో ప్రజల్ని జలగలా పీక్కు తింటున్నందుకు ప్రజలు మళ్లీ జగనే కావాలంటున్నారా?

**విద్యుత్ ఛార్జీలు:** విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదు అని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. లోటు విద్యుత్‌లో ఉన్న రాష్ట్రంలో మిగులు విద్యుత్ సాధించేలా చేశారు.కానీ అప్పట్లో విద్యుత్ ఛార్జీల బాదుడే బాదుడు అంటూ జగన్‌రెడ్డి హోరెత్తించారు. కానీ అప్పట్లో రూ.100 బిల్లు వచ్చే ఇంటికి నేడు రూ.500వస్తోంది. విద్యుత్ కోతలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నాలుగేళ్లలో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.57వేల కోట్లు ప్రజలపై భారం మోపారు. సర్ ఛార్జి, ట్రూ అప్ ఛార్జి అంటూ ప్రజల్ని జలగలా పీలుస్తున్నందుకు మళ్లీ జగనే కావాలని కోరుకుంటున్నారా?

**ఇసుక:** పేదలు ఇంటి నిర్మాణానికి ఇబ్బంది పడకూడదని చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఇసుక మొత్తాన్ని ఉచితం చేశారు. ఫలితంగా రవాణా ఛార్జీల కింద రూ.1000 భరిస్తే చాలు ట్రాక్టర్ ఇసుక ఇంటికి చేరేది. కానీ నేడు రాష్ట్రంలోని ఇసుక మొత్తాన్ని గంపగుత్తగా జగన్‌రెడ్డి దోచుకుంటున్నారు. పర్యావరణ అనుమతులు, న్యాయస్థానాల ఉత్తర్వుల్ని సైతం ధిక్కరిస్తూ రాష్ట్రంలో ఇసుక దోచేస్తున్నారు. రూ.1000 ఉండే ట్రాక్టర్ ఇసుక నేడు రూ.10వేలకు చేరింది. లారీ అయితే ఏకంగా రూ.50వేల నుండి లక్షకు చేరింది. ఉచితంగా అందే ఇసుకను దోచేస్తూ పేదలకు అందకుండా చేసినందుకు ప్రజలు జగన్‌రెడ్డిని మళ్లీ కోరుకుంటున్నారా?

**పరిశ్రమలు:** కియా, ఇసుజు, హీరో, అశోక్ లేల్యాండ్, ఏసియన్ పెయింట్స్, బర్జర్ పెయింట్స్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ లాంటి ప్రపంచ స్థాయి కంపెనీలు చంద్రబాబు రాష్ట్రానికి తీసుకొచ్చారు. కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కమీషన్ల కోసం కంపెనీలను తరిమేయడం, బెదిరించడం లాంటి చర్యలకు పాల్పడ్డారు. 2018 వరకు పెట్టుబడులకు గమ్య స్థానంగా నిలిచి, దేశంలోనే టాప్ 5 ర్యాంకులో నిలిచిన రాష్ట్రాన్ని ఏకంగా ఆ జాబితాలోనే లేకుండా చేశారు. నియంతృత్వ పోకడలు, కమీషన్ల కక్కుర్తితో వేల కోట్ల పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమేశారు.కంపెనీలను తరిమేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దూరం చేసినందుకు జగన్ రెడ్డిని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారా?

**రేషన్ వ్యవస్థ:** గతంలో బియ్యం సహా 8రకాలు సరుకులు నిత్యం అందేవి. వాలంటీర్లు, ఇంటింటికీ బియ్యంఅంటూ వాహనాలు తెచ్చికమీషన్లు గుంజుకున్న జగన్‌రెడ్డి, సన్న బియ్యం హామీని గాలికొదిలాడు. ఇంటి వద్దకే రేషన్ డెలివరీపై చేతులెత్తేశాడు.పండుగలకు అందించే సంక్రాంతి,రంజాన్, క్రిస్మస్ కానుకల కిట్లు ఎత్తేశాడు. చివరాఖరుకి రేషన్ షాపులలో ఇచ్చే సరుకుల ధరలూ పెంచాడు. కరోనా సమయంలో పేదలకు ఉచితంగా పంచమని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సైతం అడ్డగోలుగా విదేశాలకు స్మగ్లింగ్ చేసి రూ.7వేల కోట్లు దోచుకున్నందుకు జగన్‌రెడ్డే మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారా?

**పెన్షన్లు:** చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 ఉన్న పెన్షన్ మొత్తాన్ని రూ.2000కు పెంచారు. అంటే ఐదేళ్లలో రూ.1800 పెంచారు. కానీ అధికారంలోకి వస్తే రూ.3వేల పెన్షన్ ఇస్తానని పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో హోరెత్తించిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఏటా రూ.250 పెంచుతానని మోసం చేశాడు. ఆ మాటపై కూడా నిలబడకుండా నాలుగున్నరేళ్లు పూర్తైనాఇంకా రూ.3వేలు చేయకుండా పెన్షన్ దారుల్ని మోసం చేసినందుకు మళ్లీ జగనే కావాలని కోరుకుంటున్నారా?

**దళితులు, గిరిజనులకు ద్రోహం:** దళిత గిరిజనులకు చెందాల్సిన రూ.30 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 27సంక్షేమ పథకాలు రద్దు చేశారు. విదేశీ విద్యను దళితులకు దూరం చేశారు. మాస్కు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి,చిత్రహింసలు పెట్టి చంపేశారు. మద్యంపై ప్రశ్నించినందుకు ఓం ప్రకాశ్, మాస్కు పెట్టుకోలేదని చీరాలలో కిరణ్‌లను హత్య చేశారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్‌ను పోలీస్‌స్టేషన్లోనే శిరోముండనం చేశారు. అంతెందుకు.. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును ఇంకా రక్షిస్తున్నారు. రాజకీయ ప్రయోజనం కోసం చేసిన కోడి కత్తి కుట్రలో దళితుడైన జానపల్లి శ్రీనివాస్‌ను నాలుగున్నరేళ్లుగా జైల్లో పెట్టి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చినందుకు జగనే మళ్లీ కావాలని దళితులు కోరుకుంటున్నారా?

**బీసీలకు ద్రోహం:** బీసీలకు చెందాల్సిన సబ్ ప్లాన్ నిధులు రూ.75,760 కోట్లు దారి మళ్లించారు. కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. గతంలో బడుగు బలహీన వర్గాల వారు ప్రాతినిధ్యం వహించిన టీటీడీ, ఏపీఐఐసీ,ఆర్టీసీ లాంటి రాష్ట్రస్థాయి కీలక పదవులు సొంతవర్గానికి కట్టబెట్టారు. కీలక పదవులన్నీ సొంత వారికి కట్టబెట్టి బడుగు బలహీన వర్గాలపై పెత్తనం చేస్తున్నారు. వంద మందికి పైగా బీసీ నేతల్ని హత్యచేశారు. 30కి పైగా సంక్షేమ పథకాలు రద్దుచేశారు. జగన్‌రెడ్డి జెండా మోయను అన్నందుకు పల్నాడులో బీసీ వర్గానికి చెందిన తోట చంద్రయ్యను వైసీపీ గూండాలు నడి రోడ్డుపై గొంతు కోసి చంపారు. రేపల్లెలో అక్కను వేధించొద్దు అన్నందుకు పదో తరగతి చదివే బీసీ పిల్లాడిపై వైసీపీ రౌడీలు పెట్రోల్ పోసి తగులబెడితే, జగన్‌రెడ్డి ముఠా వచ్చి కుటుంబంతో బేరాలాడినందుకు బీసీలు జగన్‌రెడ్డే కావాలని కోరుకుంటున్నారా?

**మహిళలకు ద్రోహం:** అధికారంలోకి వస్తే డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానన్న జగన్‌రెడ్డి, అధికారంలోకివచ్చాక రూ.27వేల కోట్ల రుణాలను రూ.25 వేల కోట్లకు కుదించారు. మహిళలు పాతిక సంవత్సరాలుగా దాచుకున్నపొదుపు నిధి రూ.8,700 కోట్లు దారి మళ్లించారు. అభయహస్తం సొమ్ము రూ.2100 కోట్లు ఎల్ఐసీ నుండి లాక్కున్నారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రూ.5లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తే రూ.10 లక్షలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రూ.3లక్షలకు కుదించారు.45ఏళ్లు దాటిన మహిళలకు పెన్షన్ ఇస్తానని హామీఇచ్చి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు జగనే మళ్లీ కావాలని మహిళలు కోరుకుంటున్నారా?

చంద్రబాబు పరిశ్రమలు తెచ్చి, పెట్టుబడులు రప్పించి యువతకు లక్షలాది ఉద్యోగాలిస్తే,జగన్‌రెడ్డి వాలంటీర్ ఉద్యోగాలను చూపుతూ అదే మీ బ్రతుకు అంటూ అవహేళన చేస్తున్నాడు. పేదలకు విదేశాల్లో చదువులు అందించేందుకు తెచ్చిన విదేశీ విద్య పథకాన్ని నాలుగేళ్లుగా పడకేయించాడు. పేదింటి ఆడపిల్లకు పెళ్లి ఆర్థికంగా భారం కాకూడదనే లక్ష్యంతో చంద్రబాబు పెట్టిన పెళ్లి కానుక పథకాన్ని నిలిపేశారు.ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి తల్లీ బిడ్డా క్షేమంగా ఇంటికి చేరాలనే లక్ష్యంతో తెచ్చిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ నాశనం చేశారు. రూపాయి ఖర్చు లేకుండా రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడు 33 వేల ఎకరాల భూములు సేకరించి,ప్రపంచ స్థాయిలో నిర్మాణాలు చేపడితే అధికారంలోకి వచ్చాక మొత్తాన్ని నాశనం చేశారు. వేల కోట్లతో చేపట్టిన నిర్మాణాలన్నీ పాడుబెట్టడమే కాకుండా రాజధాని రైతులపై కేసులు పెట్టి, దాడులు చేయించి వేధింపులకు గురిచేశారు. విశాఖే రాజధాని అని ప్రకటించి కేవలం నాలుగేళ్లలో 72వేల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములు కబ్జా చేశారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలివ్వలేని దుస్థితికి తీసుకొచ్చారు. టీడీపీ హయాంలో 16లక్షల మందికి ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు చేస్తే ప్రస్తుతం 10లక్షల మందికి కుదించారు. చంద్రన్న బీమా రద్దు చేశారు. ఇళ్ల నిర్మాణాన్ని గాలికొదిలేశారు. స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, డిజిటల్, వర్చువల్ క్లాస్ రూమ్స్ అన్నీ రద్దు చేసినందుకు జగన్‌రెడ్డే మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారా?

జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో సాగిస్తున్న అరాచకం, అకృత్యాలు చూసిన ప్రజలు 'నిన్ను భరించలేం జగనాసురా' అంటూ నిట్టూరుస్తుంటే మళ్లీ జగనే రావాలనుకుంటున్నారని చెప్పుకోవడం అర్థరహితం. జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ముందు రాష్ట్రంలో ప్రజలు అనుభవిస్తున్న సమస్యల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పక్కాగా అమలు చేయకుండా దగా చేసి మళ్లీ రావాలనుకోవడానికి సిగ్గుపడాలి. రాష్ట్రాభివృద్ధి కోసం గానీ, రాష్ట్రంలోని ప్రజానీకం భవిష్యత్తు కోసం గానీ ఏం చేశావని మళ్లీ జగన్‌ను ప్రజలు కోరుకుంటారు? బాత్రూంలో బాబాయిని లేపేసి ఆ నెపం చంద్రబాబుపైకి నెట్టి రాజకీయం చేసినందుకా? లేక నేరంలో అనుమానితుడిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడానికి వెళ్లిన సీబీఐ అధికారుల్ని కిరాయి మూకతో అడ్డుకుని వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నందుకా? తల్లిని చెల్లిని మెడపట్టి రాష్ట్రం నుండి గెంటేసినందుకా.. నిన్ను రాష్ట్రంలోని ప్రజలంతా మళ్లీ కావాలని కోరుకునేది.? ఎందుకు కోరుకుంటారో జగన్‌రెడ్డి ఒక్కటంటే ఒక్క కారణమైనా చెప్పగలడా? జగన్ రాష్ట్రానికి ఎందుకు అవసరమో చెప్పడానికి ఒక్క కారణం కూడా లేకపోవచ్చు..కానీ జగన్‌రెడ్డివద్దు అని ప్రజలు కోరుకోవడానికి వందలాది కారణాలున్నాయని తెలుసుకోవాలి.

**- కింజరాపు అచ్చెన్నాయుడు,**
**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు**

---

## లోకేష్ యువగళం పునఃప్రారంభం వాయిదా

### పార్టీ నేతల విజ్ఞప్తి మేరకు నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

యువగళం పాదయాత్ర పునఃప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని పార్టీ ముఖ్య నేతలు లోకేశ్‌ని కోరారు. కక్ష సాధింపుతో అనేక కేసులు తెరపైకి తీసుకొచ్చిపార్టీ అధినేత చంద్రబాబుని ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నందున ఢిల్లీలో న్యాయవాదులతో లోకేశ్ సంప్రదింపులు చేయాల్సిన అవసరముందని నేతలు అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో ఉంటే న్యాయవాదులతో సంప్రదింపులు, ఇతర కార్యక్రమాల పర్యవేక్షణ కష్టం అవుతుందని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ నేతల అభిప్రాయాలతో ఏకీభవించిన లోకేశ్.యువగళం పాదయాత్ర పునఃప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం.త్వరలోనే నాయకులతో చర్చించి యువగళం పునఃప్రారంభ తేదీని ప్రకటించనున్నారు.

**పార్టీ ముఖ్యనేతల నిర్ణయం: అచ్చెన్నాయుడు**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపుల నేపథ్యంలో యువగళం ప్రాదయాత్ర పునఃప్రారంభ తేదీని వాయిదా వేసుకుని న్యాయవాదులతో సంప్రదిస్తూ న్యాయపోరాటం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని పార్టీ ముఖ్య నేతలు కోరారని పార్టీ ఏపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఒక్క ఆధారం చూపలేని ప్రభుత్వం మరోపక్క ఇన్నర్ రింగ్‌రోడ్, ఫైబర్‌గ్రిడ్ అక్రమాలంటూ అసత్య ఆరోపణలతో బురదజల్లుతున్నారని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో అక్రమంగా లోకేష్ పేరు చేర్చడంతోపాటు చంద్రబాబు నాయుడిపై కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తున్నారు. వీటన్నింటినీ న్యాయపరంగా ఎదుర్కోవాల్సిన నేపథ్యంలో యువగళం పాదయాత్రను కొన్ని రోజులు వాయిదా వేసుకోవాలని, పున:ప్రారంభ తేదీని త్వరలో ప్రకటించాలని ముఖ్య నేతల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

## స్వామినాథన్ మృతి
## రైతు లోకానికి తీరని లోటు: లోకేష్



అమరావతి:ప్రముఖ వ్యవసాయశాస్త్రవేత్త, భారతదేశ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి బాధాకరమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. అధికదిగుబడిని ఇచ్చే వరివంగడాలను సృష్టించి వ్యవ సాయరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన స్వామినాథన్ మృతి యావత్ రైతు లోకానికి తీరనిలోటు అన్నారు. భారతదేశం ఆహారం కోసం ఇతరదేశాలపై ఆధారపడే అవసరం లేకుండా ఆహారధాన్యాల స్వయం సమృద్ధికి ఆయన చేసిన కృషి శ్లాఘ నీయం. నిరంతరం రైతాంగ సంక్షేమం కోసం పరితపించిన ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### చెరుకూరి వీరయ్య మృతికి లోకేష్ సంతాపం

ప్రముఖ నీటిపారుదల రంగ నిపుణులు చెరుకూరి వీరయ్య మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణా-గోదావరి జలాల నీటి వినియోగం,ఆయకట్టు అభివృద్ధిపై విశేష అనుభవం కలిగిన వీరయ్య తుదిశ్వాస వరకు రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఏపీ ప్రభుత్వ జలవనరులశాఖ సలహాదారుగా, నిపుణుల కమిటీ సభ్యుడిగా కృష్ణాడెల్టా, నాగార్జున సాగర్‌ప్రాజెక్టు ఆధునీకరణ కమిటీ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. కాల్వల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనే సంకల్పంతో పని చేసిన వీరయ్య మృతి ఆంధ్ర ప్రదేశ్ రైతాంగానికి తీరనిలోటని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

### నాగేంద్రనాథ్ మృతి బాధాకరం: లోకేష్

ఏపీ రైతుసంఘాల సమాఖ్య నాయకుడు, డ్రైనేజీ బోర్డు మాజీ సభ్యుడు యర్నేని నాగేంద్రనాథ్ మృతి చెందారన్న వార్త చాలా బాధించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తంచేశారు. కృష్ణాడెల్టా కాల్వల ఆధునీకరణ ద్వారా ఆయకట్టు చివరికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ రైతాంగ ప్రయోజనాల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు.రైతుసంక్షేమమే ఊపిరిగా పనిచేసిన నాగేంద్ర నాథ్ ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

# రైతు బాంధవుడి మరణం కలచివేసింది

**స్వామినాథన్ మృతికి తెలుగుదేశం తరపున శ్రద్ధాంజలి: అచ్చెన్నాయుడు**



అమరావతి: భారత వ్యవసాయ శాస్త్రవేత్త, జన్యు శాస్త్ర నిపుణుడు. భారతదేశంలో హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ మరణం అత్యంత బాధాకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం తెలియజేశారు. ప్రపంచంలో ఆకలి, పేదరికం తగ్గించడమే లక్ష్యంగా ఆయన నిరంతరం శ్రమించారన్నారు. దేశ విదేశాల్లోని ఎన్నో మేలైన వరి, గోధుమ వంగడాలను అభివృద్ధి చేసి కొత్త రకమైన వంగడాలు సృష్టించిన గొప్ప ప్రజా ప్రేమికుడు స్వామినాథన్. వరి, గోధుమ పంటలపై చేసిన కృషితో దేశంలో ఆకలి నివారణకు ఆయన చేసిన ప్రయత్నాలు అత్యంత ప్రశంసనీయం. అటువంటి మహనీయుడు మనల్ని వదిలి వెళ్లడం బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### స్వామినాధన్ మృతి దేశ వ్యవసాయ రంగానికి తీరని లోటు: పయ్యావుల కేశవ్

అమరావతి: భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి బాధాకరమని టీడీపీ సీనియర్ నాయకుడు, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ సంతాపం తెలియజేశారు. మొక్కలపై, వ్యవసాయం రంగంపై వివిధ పరిశోధనలు చేసి వ్యవసాయ రంగంపై చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన విధానాలు, కొత్త వంగడాలు, గోధుమలో కొత్త రకాలను, హైబ్రిడ్ రకాలను కనుగోవడం ద్వారా భారత దేశం 1960 నాటి కరువు పరిస్థితులను ఎదుర్కోగలిగింది. ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగింది అంటే దాని వెనుక స్వామినాధన్ కృషి ఎంతో ఉంది. ఆయన మృతి వ్యవసాయరంగానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్తిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఒక ప్రకటనలో కేశవ్ తెలిపారు.



## టీడీపీ జాతీయ కార్యాలయంలో
# ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



అమరావతి: నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సాహిత్యం నేటి తరం చదవాల్సిన అవసరం ఉందని, ఆయన గొప్ప కవి అని టీడీపీ నేతలు కొనియాడారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు గుర్రం జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కులభావన ఉన్న భారతదేశంలో ఆర్థిక, రాజకీయ విప్లవం కంటే ముందుగా సాంఘిక విప్లవం రావాల్సిన అవసరం ఉందని జాషువా చెప్పారన్నారు. సాంఘిక విప్లవం రాకుండా ఆర్థిక, రాజకీయ విప్లవం వచ్చినా అది నిలవదని జాషువా భావనగా వివరించారు. జాషువా కోరుకున్నట్లు కుల, మతాలకు అతీతంగా దేశ పున: నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. జాషువా శ్రామికులు, దళితులు, మహిళలు, నష్టపోయిన వారి పక్షపాతి అని, స్వచ్ఛమైన న్యాయకవి అని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఏ.వి.రమణ, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, హసన్ భాషా, వందనాదేవి, ప్రసాద్, ఎస్పీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




### సర్వీసు నిబంధనలు ఉల్లంఘించిన సీఐడీ చీఫ్ సంజయ్‌పై చర్యలు తీసుకోండి

**కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఎంపీ రామ్మోహన్ నాయుడు ఫిర్యాదు**



న్యూఢిల్లీ: ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్‌పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఫిర్యాదు చేశారు. సర్వీస్ రూల్స్ అతిక్రమించి మరీ ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి తొత్తులా పని చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీకి వత్తాసు పలుకుతున్న సీఐడీ చీఫ్ సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మెప్పు కోసం ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారని పేర్కొన్నారు. సీఐడీ చీఫ్ రాజకీయ పక్షపాతాలు లేకుండా పని చేయాలని, కానీ ఆయన అలా ఉండటం లేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే, విచారణ చేయకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ మీట్లు పెడుతూ ఆరోపణలు చేయడం తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. దర్యాప్తు చేసి, నివేదికను కోర్టుకు సమర్పించాల్సిన బాధ్యత కలిగిన అధికారి ఫక్తు వైసీపీ నేతగా ఢిల్లీ, హైదరాబాద్, అమరావతిలలో మీడియా సమావేశాలు నిర్వహించారన్నారు. గోప్యంగా ఉంచాల్సిన దర్యాప్తు వివరాలను మీడియాకు విడుదల చేస్తున్నారన్నారు. సీఐడీ చీఫ్ సంజయ్ సర్వీస్ రూల్స్ ఉల్లంఘనకు సంబంధించిన ఆధారాలను అమిత్ షాకు అందజేశారు.






## వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనను...

# జగన్‌రెడ్డి దుర్మార్గాలను ఎండగట్టిన కాగ్: అశోక్‌బాబు

- అసెంబ్లీలో సమాధానం కూడా చెప్పకుండా తప్పించుకున్నారు
- రాష్ట్ర నాశనానికి జగన్‌రెడ్డి కంకణం కట్టుకున్నాడనేందుకు కాగ్ నివేదికలే సాక్ష్యం
- వైసీపీ ప్రభుత్వానికి కాగ్ అన్నా, న్యాయస్థానాలన్నా, ఎఫ్ఆర్‌బీఎం యాక్ట్ అన్నా లెక్క లేదు
- ఏ చట్టాలు... ఎవరూ తమనేమీ చేయలేరన్న దుర్మార్గపు విధానాలతో ముందుకెళుతున్నారు
- వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటును తీవ్రంగా తప్పుపట్టిన కాగ్

అమరావతి: వైసీపీ ప్రభుత్వ పనితీరు..పాలకుల ఆర్థిక విధానాల్లోని డొల్లతనాన్ని బహిర్గతం చేసేలా కాగ్ (సీఏజీ) ఇచ్చిన రెండు నివేదికలు ఉన్నాయని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు అన్నారు. ఈ నివేదికలపై అసెంబ్లీలో సమాధానం కూడా చెప్పకుండా జగన్ ప్రభుత్వం తప్పించుకుందని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాగ్ నివేదికను అసెంబ్లీ, శాసనమండలిలో ఈ నెల 25వ తేదీన ప్రవేశపెట్టారన్నారు.

వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎంత చట్టబద్ధత కల్పించింది, వాటి ఆర్థిక వనరులు... సదరు సంస్థల్లోని ప్రజాప్రతినిధుల అధికారాల అమలుపై కూడా కాగ్ నివేదికను ఉభయసభల్లో ప్రవేశపెట్టింది. కాగ్ నివేదికలపై నాలుగేళ్ల నుంచీ వైసీపీ ప్రభుత్వం ఏ మాత్రం చలనం లేనట్టే వ్యవహరిస్తోంది. ఇలా వ్యవహరిస్తున్న సర్కార్‌పై వాస్తవంగా కేంద్రం చర్యలు తీసుకోవాలి. అలానే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీ.ఏ.సీ) ఛైర్మన్‌గా టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వ్యవహరిస్తున్నారనే ఉద్దేశంతో సదరు కమిటీ సమావేశాలు కూడా జరక్కుండా ఈ ప్రభుత్వం కక్షతో వ్యవహరిస్తోంది. వైసీపీ ప్రభుత్వానికి కాగ్ అన్నా... న్యాయస్థానాలన్నా... ఎఫ్.ఆర్.బీ.ఎం యాక్ట్ అన్నా లెక్క లేదు. ఏ చట్టాలు ...ఎవరూ తమనేమీ చేయలేరన్న దుర్మార్గపు విధానాలతో ఈ ప్రభుత్వం ముందుకెళుతోంది. కాగ్ తన తాజా నివేదికల్లో ప్రధానంగా 10 అంశాలు లేవనెత్తింది. వాటిలో ప్రధానమైనది రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించిందని అశోక్‌బాబు వివరించారు.

### రైతులకు ఇవ్వాల్సిన లే అవుట్ల అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి

2014 - 2019లో నాటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి భూములు తీసుకోవడం... ఆ భూములిచ్చిన రైతులకు సకాలంలో కౌలు..ఇతర పరిహారాలు ఇవ్వడం.. భూమిని సక్రమంగా చట్టప్రకారం లే అవుట్లుగా మార్చడం చేసింది. ఈ ప్రభుత్వం వచ్చాక రాజధాని అమరావతి కాదని.. రాష్ట్రానికి మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని చెప్పి నాటి ప్రభుత్వంలో జరిగిన మొత్తం అభివృద్ధిని పూర్తిగా నాశనం చేసింది. రాజధానికి భూములిచ్చిన రైతులకు ఇచ్చే లే అవుట్లను 14 జోన్లుగా విభజించి, వాటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.13వేల కోట్లు అవుతుందని నిర్ధారించిన గత టీడీపీ ప్రభుత్వం, కొంతవరకు పనులు ప్రారంభించింది. గత ప్రభుత్వం దిగిపోయే నాటికి అందుకోసం రూ.183కోట్లు ఖర్చుపెట్టింది. 2019 ఎన్నికలకు ముందు ఎన్నికల కోడ్ వచ్చేనాటికి రాజధానిలో ఏవైతే పనులు జరిగాయో, ఆ పనులు ఇప్పటికీ అలానే ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఈ అంశంపై కాగ్ ఈ ప్రభుత్వాన్ని తప్పు పట్టి వివరణ కోరిందని అశోక్‌బాబు చెప్పారు.

### జగన్ సర్కార్ రూ.4100కోట్ల ప్రజల సొమ్ము నేలపాలు చేసింది.

ప్రజా వేదికను నేలమట్టం చేయడం ద్వారానే జగన్ రెడ్డి రూ.11.47 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. ప్రజావేదిక కూల్చవద్దని.. దాన్ని మరోదానికి మార్చుకోవచ్చని అధికారులు చెప్పినా ఈ ముఖ్యమంత్రి వినలేదు. అలానే రాజధాని ప్రాంతంలోని 400 కేవీ విద్యుత్ లైన్ ను భూగర్భంలో వేయడానికి గత ప్రభుత్వమే ప్రతిపాదనలు సిద్ధంచేసి, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించింది. దానిలో భాగంగా రూ.60 కోట్ల వరకు ఖర్చుపెట్టింది. భూగర్భంలో విద్యుత్ లైన్ వేయడానికి గుంతలు తీయడంతో పాటు.. రూ.208కోట్లు ఖర్చుపెట్టి తెప్పించిన కేబుల్ కూడా ఎక్కడిదక్కడే ఉండిపోయింది. ఆ పనులు కూడా ఎక్కడివక్కడే నిలిచిపోయి.. నేటికి ఆ కేబుల్ పనికిరాకుండా పోయింది. అలానే టీడీపీ ప్రభుత్వంలో 73శాతం పూర్తైన ఎమ్మెల్యే క్వార్టర్స్, మరియు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్వార్టర్స్ (నివాస భవనాల సముదాయం) నిర్మాణాన్ని కూడా ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది. దాంతో గతంలో నిర్మించినదంతా ఇప్పుడు పనికిరాకుండా పోయింది. నిర్మాణం మధ్యలో వదిలేయడంతో చాలా వరకు భవనాలన్నీ ఈటలువారి దెబ్బతిన్నాయి. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కూడా మధ్యలోనే నిలిచిపోయింది. ఇలా ఒక్కో అంశంలోని లోపాలను, వేలకోట్ల దుర్వినియోగాన్ని ఈ ప్రభుత్వ వైఫల్యాలను కాగ్ సుస్పష్టంగా తన నివేదికల ద్వారా ఎత్తిచూపింది. గత ప్రభుత్వం రాజధాని అమరావతిలో వివిధ నిర్మాణాలకోసం ఖర్చుపెట్టిన రూ.4,100 కోట్ల సొమ్ము పూర్తిగా వృథా అయినట్టు కాగ్ తేల్చింది. అనుకున్న ప్రాజెక్టులన్నీ సక్రమంగా పూర్తికావడం కోసం రూ.29వేల కోట్లు అవసరమవుతాయని భావించి, గత



ప్రభుత్వం లోనే సీఆర్డీఏ, అమరావతి రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ సంస్థలు బాండ్ల రూపంలో, బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఆనాడు రూ.1500కోట్లు కేటాయించింది. సీఆర్డీఏ నిధుల సేకరణ కోసం హ్యాపీ నెస్ట్ పేరుతో ఆన్‌లైన్లో విక్రయానికి పెట్టిన ప్రైవేట్ ప్లాట్లు అన్నీ కూడా మదుపరులకు అమరావతిపై ఉన్న నమ్మకంతో కేవలం 24గంటల్లోనే అమ్ముడయ్యాయి. అంతగా ప్రజాదరణ పొంది.. ప్రపంచ నగరంగా ప్రస్థానం ప్రారంభించిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విధ్వంసం చేసింది. నాడు రాజధాని నిర్మాణంకోసం చేసిన అప్పుకి వడ్డీనే రాష్ట్ర ప్రభుత్వం రూ.420 కోట్లు కట్టాలి. ఇంత భారీ నష్టానికి బాధ్యులెవరు అంటే ముమ్మాటికీ జగన్ సర్కారే. జగన్ రెడ్డి దురహంకారంతో తీసుకున్న నిర్ణయాలతో నష్టపోయిన వ్యక్తులు, సంస్థలు ప్రజారాజధాని అమరావతిలో తాము పెట్టిన పెట్టు బడులు వెనక్కు ఇచ్చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని ఒత్తిడి చేస్తున్నారని అశోక్‌బాబు చెప్పారు.

### విశాఖ కేంద్రంగా జగన్ మురిపెం మూణ్ణాళ్ల ముచ్చటే

నాలుగున్నరేళ్లుగా అమరావతిలో కాలయాపన చేసిన జగన్ రెడ్డి... ఇక్కడ నాలుగు శాతంకూడా అభివృద్ధి చేయకుండా దసరా నుంచి తన మకాం విశాఖకు మారుస్తానంటున్నాడు. విశాఖపట్నం నుంచి పాలన చేయాలనుకుంటున్న జగన్ రెడ్డి మురిపెం మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగలనుంది. నవంబర్, డిసెంబర్ అయ్యాక జనవరిలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తే, జగన్ రెడ్డి అక్కడా దుకాణం కట్టేయాల్సిందే. ఈ మాత్రం దానికే నా జగన్ రెడ్డి అమరావతికి భూములిచ్చిన రైతుల్ని దారుణంగా చిత్రహింసలకు గురి చేశాడు? మూడు రాజధానుల జపం చేసి ప్రజల్ని, రాష్ట్రాన్ని నిలువునా ముంచేశాడు. తన మూణ్ణాళ్ల ముచ్చట కోసం రూ.30వేల కోట్ల విలువైన అమరావతిలోని ప్రాజెక్టుల్ని నాశనం చేయడం ద్వారా తన సైకో మనస్తత్వాన్ని ఈ ముఖ్యమంత్రి బయటపెట్టాడని అశోక్‌బాబు దుయ్యబట్టారు.

### స్థానిక సంస్థల పనితీరుపై కాగ్ రిపోర్ట్ వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు

స్థానిక సంస్థల పనితీరుపై కాగ్ ఇచ్చిన ఫెర్ఫార్మెన్స్ ఆడిట్ రిపోర్ట్ కూడా వైసీపీ ప్రభుత్వానికి పెద్ద చెంపపెట్టు అనే చెప్పాలి. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.8వేల కోట్లు వైసీపీ ప్రభుత్వం వాడుకుందని ఇప్పటికే రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కేంద్రానికి ఫిర్యాదు చేసింది. అలానే వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం చేస్తున్న ఎన్.ఆర్.ఈ.జీ. ఎస్ నిధుల దుర్వినియోగంపై కూడా కేంద్రానికి ఫిర్యాదులు అందాయి. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏర్పాటు చేయాల్సిన కమిటీలకు తిలోదకాలిచ్చి మరీ వైసీపీ ప్రభుత్వం వార్డు సచివాలయ వ్యవస్థను జూలై 2019లో ప్రవేశ పెట్టడాన్ని కాగ్ తీవ్రంగా తప్పుపట్టింది. స్థానిక సంస్థల నుంచే స్వయం పాలన సాగాలన్న సదుద్దేశంతో రాజ్యాంగం తీసుకొచ్చిన అధికరణనే ఈ ప్రభుత్వం తుంగలో తొక్కడం నిజంగా చాలా చాలా బాధాకరం. వార్డు సచివాలయ వ్యవస్థను తీసేసే వరకు రాష్ట్రానికి ఎలాంటి నిధులివ్వమని కేంద్రం చెబితే ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థపై పెట్టిన సొమ్మంతా దుర్వినియోగమైనట్టే కదా! రాష్ట్రప్రభుత్వం తన వాటాగా కట్టాల్సిన నిధులు సకాలంలో కట్టనందున 14 మరియు 15వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన మొత్తం నిధుల్ని కూడా కేంద్రప్రభుత్వం ఆపేసింది. ఇంత దౌర్భాగ్యపు పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలో లేదని అశోక్‌బాబు విమర్శించారు.

### ప్రభుత్వం కనీస బాధ్యతగా కూడా స్పందించలేదు

కాగ్ నివేదిక కేవలం ఉత్తకాగితాలు మాత్రమే కావని జగన్ రెడ్డి గ్రహించాలి. కాగ్ లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. కాగ్ ఫోటోలతో సహా 50 పేజీల నివేదికను రాష్ట్రప్రభుత్వం ముందు ఉంచింది. ఉమ్మడిరాష్ట్ర చరిత్రలో గానీ, గత ప్రభుత్వంలో గానీ ఏనాడూ కాగ్ ఈ స్థాయిలో ఇన్ని తప్పులు ఎత్తిచూపుతూ నివే దిక ఇచ్చింది లేదు. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడితే, వైసీపీ ప్రభుత్వం కనీస బాధ్యతగా కూడా స్పందించలేదు. బుర్రకథలు చెప్పే ఆర్థిక మంత్రి బుగ్గన నోరు కూడా తెరవలేదు. రాష్ట్రాన్ని సమూలంగా నాశనం చేయడానికి జగన్ రెడ్డి కంకణ కట్టుకున్నాడు అని చెప్పడానికి కాగ్ తాజాగా బయటపెట్టిన రెండు నివేదికలే సాక్ష్యం అని అశోక్ బాబు తేల్చిచెప్పారు.

## ఉన్న స్కిల్ సెంటర్లు లేవంటున్నారు.. లేని రింగురోడ్డులో లబ్ధి జరిగిందంటున్నారు..

# అంతా జగన్మాయ!

అమరావతి: రాష్ట్రాన్ని ప్రస్తుతం జగన్మాయ కమ్మేసింది. కళ్ల ముందు కనిపించేది లేదని చెబుతున్నారు. లేని దానిని ఉన్నట్లుగా భ్రమింపజేయాలనుకుంటున్నారు. ఈ మాయలో పడ్డ ఏపీ సీఐడీ అధికారులు మాత్రం తాముకళ్లు మూసుకుని వ్యవహరించటమే కాకుండా న్యాయస్థానాలు, ప్రజల కళ్లకు గంతలు కట్టేందుకు నానా తిప్పలూ పడుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేష్ తప్పు చేశారని నమ్మించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. అసలు జగన్‌రెడ్డిది ఎంత క్రిమి నల్ మనస్తత్వాన్ని ఊహించటం, ఆయన కుట్రల్లో లో తుల్ని అర్థం చేసుకోవడం కష్టమే. జగన్ కుట్రలు.. వాటిని ఆయన అమలు చేస్తున్న విధానం చూస్తే.. నిజంగా దేశం మొత్తం ఇంత బలహీన వ్యవస్థల మీద నిలబడి ఉందా అని ఆశ్చర్యపడక తప్పదు. కళ్ల ముందు కనిపించే స్కిల్ సెంటర్లు లేవని కేసులతో నమ్మించేస్తున్నారు! స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చట్టాలకు.. న్యాయాలకు ఎలా కళ్లకు గంతలు కట్టారో కళ్ల ముందే ఉంది. అయినా వ్యవస్థల్ని కళ్లు తెరవనీయకుండా చేసేశారు. వాస్తవానికి కేబినెట్ నిర్ణయాలను ప్రశ్నించే హక్కు సీఐడీకి లేదు. కానీ ఈ నిబంధనలు తన ముందు చెల్లుబాటు కావని జగన్ నిరూపించారు. కేంద్ర సంస్థలు ధృవీకరించిన,స్వయంగా తమ అధికారులే ఇచ్చిన సర్టి ఫికెట్లన్నీ దాచేసి కళ్లెదురుగా కనిపిస్తున్న స్కిల్‌సెంటర్లు లేనే లేవంటూ కేసులు పెట్టారు. డబ్బులు మళ్లించారంటూ చిన్న ఆధారం కూడా లేకుండా అడ్డగోలుగా వాదిస్తున్నారు. పద్నాలుగేళ్లు ముఖ్య మంత్రిగా చేసిన చంద్రబాబు స్థాయి వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్ట్‌చేసి చివరికి న్యాయం కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్లాల్సిన పరిస్థితి కల్పించారు.

### లేని రింగ్ రోడ్డు మీద కేసులు

ఓ వైపు కళ్ళముందే కనపడుతున్న స్కిల్ సెంటర్లు లేవని కేసులు పెడుతూ... మరో పక్క రివర్స్‌లో.. లేని, వేయని రింగురోడ్డు ఉందని కేసులు పెట్టేశారు. రింగ్ రోడ్ అనేదే లేదు. కేవలం కాగితాలపై ప్రతిపాదనలు మాత్రం ఉన్నాయి.అసలు రాజధాని అమరావతినే పాడు బెట్టిన జగన్‌రెడ్డి.. లేని రింగ్‌రోడ్ ప్రతిపాదనల వల్ల చాలా మందికి మేలు జరిగిందని, కోట్లాది రూపా యల అవినీతి జరిగిందని కేసులు పెట్టేశారు. కేవలం కాగితాలపై మాత్రమే ఉన్న ఈ అలైన్‌మెంట్ ఖరారులో చంద్రబాబు తన వారికి లబ్ధి చేకూర్చారని ఓ వైసీపీ ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తే సీఐడీ గుడ్డిగా కేసు పెట్టింది. ఆ వ్యవహారంతో సంబంధం లేని,రాజకీయ కక్ష తీర్చుకో వాలనుకున్న వారందరి పేర్లూ ఇందులో చేర్చేస్తోంది.

### ఇంతకూ లోకేష్ ఏం చేశారని కేసు!

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ లో అవినీతి జరిగిందని ప్రభుత్వం కేసు పెట్టింది. అందులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కూడా ఏ 14 అన్నారు. కానీ అసలు లోకేష్ పాత్ర ఏమిటి.. 14వ నిందితుడుగా ఎందుకు చేర్చారు అన్నది మాత్రం సస్పెన్స్‌గానే ఉంది. ఎందుకంటే లోకేష్ కు ..సీఆర్డీఏకు ఎలాంటి సంబంధం లేదు. అధికారికంగా ఆయన అసలు అమరావతి వ్యవహారాల్లో భాగం కాలేదు. మరి ఎలా కేసు పెట్టారు. ఎక్కడ నేరం చేశారని పెట్టారు అన్నది లోకేష్ లాయర్లకూ అర్థం కావడం లేదు. ఇన్నర్ రింగ్ రోడ్ అనేది లేదు. అసలు భూసేకరణ చేయలేదు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. అధికారులు అలైన్ మెంట్ రెడీ చేశారు. అంతే.. అందులో లోకేష్ పాత్రేమిటో ఎవరికీ తెలియదు. కానీ సాక్షి మీడియా చెబుతున్న దాని ప్రకారం ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నారా లోకేష్ లబ్ధి పొందేందుకు ప్రయత్నించారని ఏపీ సీఐడీ అభియోగాలు నమోదు చేసిందట. వాస్తవానికి ఆనాడు టీడీపీ ప్రభుత్వం విడుదలచేసిన ఇన్నర్ రింగ్ రోడ్ ముసాయిదాలో ఇన్నర్ రింగ్ రోడ్ పరిధిలోని గ్రామాల్లో ఎక్కడెక్కడ ఏఏ సర్వే నంబర్లలో ఎంత భూమి సేకరణ అవసరమవుతుందో కూడా స్పష్టంగా చెప్పారు. దాదాపు 53 సర్వే నెంబరల్లోని భూమిని సేకరించాలని గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. దీని ప్రకారం హెరిటేజ్ కొనుగోలు చేసిన మొత్తం భూమిలో దాదాపు 23శాతం భూమి సేకరణలో పోతుంది. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ లో లోకేష్ జోక్యం లేదనేందుకు ఇదే నిదర్శనమని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి స్పష్టం చేశారు.

### మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలకు లోకేష్ శుభాకాంక్షలు

మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరించడమే మిలాద్ ఉన్ నబీ వేడుక పరమార్థం అన్నారు. శాంతి, దాతృత్వం, ధార్మిక చింతనతో ఈద్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఐఆర్ఆర్‌పై ప్రభుత్వ వాదన మొత్తం..

# అసత్యాలు.. అభూత కల్పనలే

అమరావతి: విభజనానంతరం నూతన రాష్ట్ర రాజధానికి కీలకంగా ఉండేలా ఆనాడు ఏపీ ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదన తెరపైకి తెచ్చారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ తెలిపారు. మొత్తంగా మూడు రింగ్ రోడ్లు రాజధాని నిర్మాణంలో భాగమయ్యేలా ఉండాలని సంకల్పించి, ఇన్నర్ రింగ్ రోడ్(ఐఆర్ ఆర్)తో పాటు, ఒక అవుటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్) మరో రీజినల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) నిర్మాణ దిశగా గొప్ప ఆలోచన చేశారన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇన్నర్‌రింగ్ రోడ్ ప్రతిపాదన సహా, నాటి ప్రభుత్వ నిర్ణయాలు, దానికి సంబంధించిన వాస్తవాలను ఆధారాలతో సహా ప్రజలకు, పాత్రికేయులకు వివరించారు.

చంద్రబాబు దూరదృష్టిలో భాగంగా రాజధానిలో అమలు చేయాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ నిర్మాణంపై ఈ దిక్కుమాలిన ప్రభుత్వం, నీతిమాలిన వైసీపీ నేతలు, మంత్రులు అసెంబ్లీలో, మండలిలో ఇష్టమొచ్చినట్టు కారుకూతలు కూశారు. అసెంబ్లీలో పేర్ని నాని మాట్లాడుతూ, హెరిటేజ్ సంస్థ డైరెక్టర్‌గా ఉన్న నారా లోకేశ్ కుట్రపూరితంగా కొన్ని కోట్ల రూపాయల లబ్ధిపొందాలనే దురాలోచనతోనే రాజధాని అమరావతి సమీపంలో ముందే భూములు కొని, ఆ భూముల పక్కగా ఇన్నర్ రింగ్ రోడ్ వచ్చేలా లోకేశే ఒక మ్యాప్ గీశాడని ఇష్టమొచ్చినట్టు చెప్పుకొచ్చాడు.రాజకీయం జీవితం ముగింపు దశలో ఉన్న పేర్ని నాని నోటి నుంచి ఇంత కంటే మంచి వ్యాఖ్యలు వస్తాయా? పేర్ని నాని పెర్ఫార్మెన్స్ చూశాక... ఆయన రాజకీయ రిటైర్మెంట్ తర్వాత డ్రామా కంపెనీలో మంచి నటుడిగా రాణిస్తాడనే నమ్మకం కలిగింది. నానికి ఇష్టమైతే మా పార్టీ సాంస్కృతిక విభాగం సహకారంతో మంచి డ్రామా కంపెనీలో ఉద్యోగం కల్పిస్తానని పట్టాభి ఎద్దేవా చేశారు.

**వైసీపీ ఆరోపణ:** భవిష్యత్‌లో ఏపీ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తారన్న విషయం తెలిసి, ఆ ప్రాంతానికి దగ్గరలో కంతేరులో హెరిటేజ్ డైరెక్టర్ హోదాలో వారి సంస్థ తరుపున కారుచౌకగా భూములు కొనుగోలు చేయడంలో నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారు.

**వాస్తవం:** 2014 మార్చి 21వ తేదీన హెరిటేజ్ సంస్థ 155వ బోర్డ్ మీటింగ్ లో బయ్యవరం, ఉప్పల్, అనంతపురం, చిత్తూరు, విజయవాడ/ గుంటూరుతో పాటు,హర్యానా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో తమ సంస్థ కార్యకలాపాల విస్తరణ నిమిత్తం భూములు కొనాలని బోర్డులోని దాదాపు 15మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మార్చి 2014లో హెరిటేజ్ బోర్డ్ నిర్ణయం తీసుకునే సమయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాటికి ఇంకా సార్వత్రిక ఎన్నికలు జరగలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో కూడా తెలియని స్థితి. అలాంటి సమయంలో సంస్థతరుపున విజయవాడ-గుంటూరు మధ్యలో భూములు కొనాలని బోర్డు నిర్ణయం తీసుకుంటే అది లోకేశ్ రాజధానిగా అమరావతే ఉంటుందనే ముందుచూపుతో చేసిన కుట్రలా అవుతుంది? అప్పటికి విభజనానంతర ఏపీ రాజధాని ఏదో కూడా ప్రజలకు తెలియదు. అలాంటి సమయంలో ముందే భూములు కొని వాటి విలువ పెంచుకోవడానికి లోకేశే స్వయంగా నూతన రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్ మ్యాప్ గీశాడని పేర్ని నాని చెప్పడం ఆయనలోని నటనా చాతుర్యం కాక మరేమిటి? నాడు హెరిటేజ్ సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రెసిడెంట్ అయిన ఎం.సాంబశివరావు సీఐడీ వారికి కూడా స్వయంగా లిఖితపూర్వకంగా 2022, డిసెంబర్ 31వ తేదీన తెలియచేశారు. ఈ ప్రభుత్వ అధీనంలోని సీఐడీ విభాగం విచారణ పేరుతో హెరిటేజ్ సంస్థను సంప్రదించినప్పుడు, సంస్థ ప్రెసిడెంట్ సాంబశివరావు తమసంస్థ మార్చి 2014లో చేసిన తీర్మానం కాపీని, భూముల కొనుగోలుకు సంబంధించిన ఇతర తీర్మాన ప్రతులను స్వయంగా సీఐడీకి అందించారు. 2014 మార్చి లోనే తమ సంస్థ భూములు కొనాలని తీర్మానించిన కాపీని హెరిటేజ్ సంస్థ అందచేసినా, ఆ వాస్తవాన్ని సీఐడీ ఎందుకు తొక్కిపెట్టింది? వైసీపీ ప్రభుత్వం అనుకున్నట్టు ఆటలు సాగాలనే ఈ పనిచేశారా? ఇది కుట్రకాక మరేమిటని పట్టాభి ప్రశ్నించారు.



### కావాలనే హెరిటేజ్‌పై, లోకేశ్‌పై వైసీపీతో సీఐడీ బురదజల్లిస్తోంది

2014 మార్చిలో హెరిటేజ్ సంస్థ చేసిన తీర్మానం ఆధారంగా కంతేరులో జూలై 1, 2014న సర్వే నెంబర్లు 27.. 28.. 58..62.. 63 లలో 7.21 ఎకరాలు కొనుగోలుకు ఆ సంస్థ ఆమోదం తెలిపి, భూములు కొనుగోలు చేసింది. ఆ భూమి పక్కనే ఉన్న భూముల యజమానులు తమ భూములు అమ్ముతామని హెరిటేజ్ సంస్థ వారికి చెప్పడంతో తరువాత జూలై 30న జరిగిన సంస్థ బోర్డ్ మీటింగ్‌లో ఆ భూములు కూడా కొనాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రకంగా 7.21 ఎకరాలపక్కనే ఉన్న గిరిధర్ అనే వ్యక్తికి చెందిన 2.46 ఎకరాలు, లింగమనేని ఇన్ఫోసిటీ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన 3.20ఎకరాలతో పాటు, ఎల్.ఈ.పీ.ఎల్ ప్రాజెక్ట్సుకు చెందిన 1.35 ఎకరాల భూమిని కొనుగోలు చేయాలని తీర్మానించి, భూములు కొనుగోలు చేశారు. కానీ 2014, సెప్టెంబర్ 22న గతంలో లింగమనేని సంస్థల నుంచి కొనుగోలుచేసిన 4.55 ఎకరాల భూమి పలు న్యాయపరమైన వివాదాల్లో చిక్కుకున్న విషయాన్ని గ్రహించి, కొనుగోలు ఒప్పందాన్ని అదేరోజు జరిగిన సంస్థ బోర్డ్ మీటింగ్‌లో రద్దు చేసుకోవాలని తీర్మానించి దాన్ని అమలు పరచారు. నిజంగా భారీగా భూములు కొని.. ఆ భూముల పక్కనే ఇన్నర్ రింగ్ రోడ్ వేసుకొని ధరలు పెంచుకొని,రాత్రికి రాత్రి కోటీశ్వరులు అవ్వాలనే ఆలోచనే లోకేశ్‌కు, హెరిటేజ్ సంస్థకు ఉంటే కోర్టు వివాదాల్లో ఉన్నభూమిని ఎందుకు వదిలేస్తారు? టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఆ వివాదాలు పరిష్కరించు కోవడం వారికి తెలియకా...లేక చేతకాకా? అధికారం చేతులో ఉండగా ఇటువంటి వివాదాలు పరిష్కరించుకోలేక నాలుగున్నర ఎకరాల విలువైన భూమిని వదులుకుంటారా? హెరిటేజ్ సంస్థకు గానీ, లోకేశ్‌కు గానీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమ స్వప్రయోజనం కోసం పనులు చక్కబెట్టుకునే దురాలోచన లేదు కాబట్టే.. లింగమనేని సంస్థ నుంచి కొన్న భూమి వివాదాల్లో ఉందని తెలిశాక వద్దనుకొని వదిలేశారు. అదీ లోకేశ్ ..ఆయన కుటుంబం... హెరిటేజ్ సంస్థ విశ్వసనీయత. లింగమనేని సంస్థ నుంచి కొన్న భూమి వద్దనుకున్నాక హెరిటేజ్ సంస్థ ఫైనల్‌గా కంతేరు గ్రామం వద్ద కొనుగోలు చేసిన మొత్తం భూమి కేవలం 9.67 ఎకరాలు మాత్రమే. ఇదీ హెరిటేజ్ సంస్థ భూముల కొనుగోలు వెనకున్న వాస్తవం.ఈ వివరాలన్నీ హెరిటేజ్ సంస్థ సీఐడీకి తెలియచేసినా.. కావాలనే సదరు విచారణా విభాగం ఈ వివరాలు తొక్కి పెట్టి, హెరిటేపై, లోకేశ్ పై నిరాధార ఆరోపణలు చేయిస్తోందని పట్టాభి దుయ్యబట్టారు.

### 2016 లోనే తెలుసంటున్న ఆళ్ల అప్పుడు ఎందుకు మౌనం వహించాడు?

హెరిటేజ్ సంస్థ భూముల కొనుగోలు వ్యవహారం అలా ఉంటే, మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే, కరకట్ట కమల్‌హాసన్ అయిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కొత్త వాదన తెరపైకి తెచ్చాడు. తాను సీఐడీ వారికి 2022, మే నెల 9వ తేదీన ఇచ్చిన ఫిర్యాదులో 2016లోనే తనకు హెరిటేజ్ సంస్థ కొనుగోలు చేసిన భూముల వ్యవహారం, దానివెనుక దాగి ఉన్న కుట్ర మొత్తం తెలుసునని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లు కొంతమంది సన్నిహితుల ద్వారా తన వద్దకు చేరాయని చెప్పాడు. హెరిటేజ్ సంస్థ కొనుగోలు చేసిన భూములపై, దాని వెనకున్న కుట్రగురించి 2016లోనే అన్నీ తెలిసినప్పుడు, అభ్యంతరాలు ఉన్నాయని తనకు అనిపించినప్పుడు నాటి టీడీపీ ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం గురించి తెలియచేస్తూ 2018, ఫిబ్రవరి 17న ఏవైనా అభ్యంతరాలుంటే నెలరోజుల లోపు తెలియచేయాలని సీఆర్డీఏ ద్వారా ప్రముఖ దినపత్రికల్లో ప్రకటనలు ఇచ్చినప్పుడు తన వద్ద ఉన్న ఆధారాలను ఆళ్ల సీఆర్డీఏ ముందు ఎందుకు ఉంచలేదు? కుట్ర, కుంభకోణం జరిగిందంటున్న కరకట్ట కమల్‌హాసన్ నాడు సీఆర్డీఏకి ఫిర్యాదు చేయకుండా, 2022లో కుట్ర జరిగిందంటూ కూనిరాగాలు తీయడం వైసీపీ ప్రభుత్వ రాజకీయ ఎత్తుగడలో భాగం కాదా? ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలపై అభ్యంతరాల స్వీకరణ కోసం పత్రికా ప్రకటన ఇచ్చి, అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం నాటి రాష్ట్ర ప్రభుత్వం సీఆర్డీఏ ద్వారా 2018, జూలై 3వ తేదీన తొమ్మిది మంది ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీని కలిసి తన వాదనను ఆళ్ల ఎందుకు చెప్పలేదో ఆయనే సమాధానం చెప్పాలి. అప్పుడు తాగి ఏ కట్టమీదో పడుకున్న కరకట్ట కమల్‌హాసన్ నేడు అకస్మాత్తుగా మేల్కొని కట్టు కథలు అల్లడం ముమ్మాటికీ తాడేపల్లి ప్యాలెస్ దర్శకత్వంలో బురద జల్లడమే. అనాడు టీడీపీ ప్రభుత్వం వేసిన కమిటీ 05-07-2018, జూలై 5 నుంచి 15 వరకు పదిరోజుల్లో దాదాపు 9సార్లు సమావేశమైతే, ఆ కమిటీ ముందు దాదాపు 1185 మంది తమ అభ్యంతరాలు, వాదనలు తెలియ చేశారు. అంతమంది నిర్భయంగా కమిటీ ముందుకు వచ్చి మాట్లాడితే మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్లకు మాత్రం వెళ్లడానికి కాలు కదల్లేదు. ఆనాడు నోరెత్తకుండా ఇప్పుడు కట్టుకథలతో సీఐడీకి ఫిర్యాదు ఇవ్వడాన్ని ఏమనాలి? 1185 మంది ఇచ్చిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, అభ్యంతరాలన్నీ పరిష్కరించాకే ప్రజలందరి సమ్మతితో నాటి ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సంబంధించిన డ్రాఫ్ట్ ను ఫైనల్ చేసి, దానికి సంబంధించిన గెజిట్ ను అక్టోబర్ 31వ తేదీన విడుదల చేసింది. ఇదంతా గమనిస్తే నాటి చంద్రబాబు ప్రభుత్వం ఎంత పారదర్శకంగా వ్యవహరించిందో అర్థమవుతోందని పట్టాభి అన్నారు.

### సీఐడీ ఆరోపణలు పచ్చి బూటకం..భూసేకరణ గెజిట్ నోటిఫికేషన్లోని సర్వే నెంబర్లే నిదర్శనం

ఆనాడు టీడీపీ ప్రభుత్వం విడుదలచేసిన ఇన్నర్ రింగ్ రోడ్ డ్రాఫ్ట్ లో ఇన్నర్ రింగ్ రోడ్ పరిధిలోని గ్రామాల్లో ఎక్కడెక్కడ ఏఏ సర్వే నంబర్లలో ఎంత భూమి సేకరణ అవసరమవుతుందో కూడా స్పష్టంగా చెప్పారు. దానిలో భాగంగా హెరిటేజ్ సంస్థ భూముల కొన్న కంతేరు గ్రామంలో సర్వే నెంబర్లు 1, 2, 3, 4, 5 లతో పాటు, 17, 25, 26, 27, 28 లు కలిపి దాదాపు 53 సర్వేనెంబరల్లోని భూమిని సేకరించాలని గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో 2014 జూలైలో కంతేరు గ్రామ పరిధిలో హెరిటేజ్ సంస్థ కొనుగోలు చేసిన 9.67 ఎకరాల భూమిలో సర్వే నెంబర్ 27, 28లలో 2.15 ఎకరాల భూమి ఉంది. అంటే హెరిటేజ్ కొనుగోలు చేసిన మొత్తం భూమిలో సర్వే నెంబర్లు 27, 28లలో దాదాపు 23శాతం భూమి ఉంది. నిజంగా నారా లోకేశ్ ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ స్వయంగా పెన్నుతో తానే గీస్తే, హెరిటేజ్ సంస్థ భూమి ఉన్న సర్వే నంబర్ల మీదుగా రింగ్ రోడ్ అలైన్ మెంట్‌కు గీత గీస్తారా? కొన్న మొత్తం భూమిలో పావువంతు భూమి రోడ్ నిర్మాణంలో పోతుందని తెలిస్తే, ఎవరైనా చూస్తూ ఊరుకుంటారా? లోకేశే పెన్నుతో ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ గీస్తే, తన సంస్థ భూమిని పోగొట్టుకునేలా గీస్తారా? చంద్రబాబు, లోకేశ్ సహా నాటి టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, రోడ్లు ఎలా పూర్తిచేయాలని ఆలోచించింది తప్ప, తమ భూములు కాపాడుకోవాలనో..లేక వాటికి మంచి డిమాండ్ వచ్చేలానో ఇన్నర్ రింగ్ రోడ్ ప్రణాళికలు మార్చలేదు. అలా మార్చిందని వైసీపీ ప్రభుత్వం.. సీఐడీ చేస్తున్న వాదనంతా కూడా అసత్యాలమయం. చంద్రబాబు, లోకేశ్ లు వారికి, వారి సంస్థ అయిన హెరిటేజ్ కు మేలు కలిగేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్చలేదు అనడానికి నాటి సీఆర్డీఏ గెజిట్ నోటిఫికేషన్లోని సర్వే నెంబర్లే సాక్ష్యం. నిజంగా చంద్రబాబు, లోకేశ్ లు తప్పు చేసుంటే హెరిటేజ్ సంస్థ భూము లున్న 27, 28 సర్వే నెంబర్లను భూ సేకరణ గెజిట్ నోటిఫికేషన్లో లేకుండా చేసేవారు. కానీ ఆ విధంగా జరగలేదంటే అది నారా లోకేశ్, చంద్రబాబుల నిజాయితీకి తార్కాణం. ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం ద్వారా చంద్రబాబు, లోకేశ్ వారి భూముల ధరలు పెంచుకొని కోట్లరూపాయల లబ్ధి పొందారంటున్న సీఐడీ ఆరోపణలు ఎంత పచ్చి బూటకమే ఇక్కడే అర్థమవుతోందని పట్టాభి స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి అని చెప్పిచెప్పి చివరకు ఏమీ తేల్చలేకపోయిన సీఐడీ, ఇప్పుడు ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ వ్యవహారంలో చంద్రబాబు ని అత్యవసరంగా విచారించాలని, అందుకోసం తమ కస్టడీకి ఇవ్వాలని కోరడం సిగ్గుచేటు. యువగళం పాదయాత్ర తాను పున:ప్రారంభిస్తున్నట్టు లోకేశ్ ప్రకటించిన తర్వాత అకస్మాత్తుగా సీఐడీ ఇన్నర్ రింగ్ రోడ్ ఎఫ్.ఐ.ఆర్ లో ఆయన ఏ14గా మారిపోతారు. ఇది కేవలం ఆయన్ని ప్రజలమధ్యకు వెళ్లకుండా చేసిన కుట్రగా స్పష్టంగా అర్థమవుతోందని పట్టాభి మండిపడ్డారు.

### సీఐడీ, పేర్ని నాని చెబుతున్నదాంట్లో ఏది నిజం

రాజధాని మాస్టర్ ప్లాన్లో భాగంగా నాటి టీడీపీ ప్రభుత్వం సుర్బానా అనే కంపెనీతో ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ ను తమకు నచ్చినట్టు గీయించిందని, దాన్ని స్టుప్ అనే సంస్థతో ఆమోదింప చేయించిందనే ఆరోపణ కూడా అవాస్తవమే. సుర్బానా సంస్థ తయారుచేసిన డ్రాఫ్ట్ చంద్రబాబు, లోకేశ్ లకు నచ్చలేదని, దానిని చెత్తబుట్టలో పడేసి, స్టుప్ అనే మరో కన్సల్టెంట్ ను తీసుకొచ్చి, ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ డ్రాఫ్ట్ సిద్ధం చేశారని పేర్ని నాని అసెంబ్లీలో చెప్పిన మాట నిజంకాదా? ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మొత్తం చంద్రబాబు, లోకేశ్ తమకు నచ్చినట్టు సుర్బానా సంస్థతో గీయించుకున్నారని సీఐడీ చెబుతుంటే, ఆ సుర్బానా సంస్థ ఇచ్చిన డ్రాఫ్ట్ ను చంద్రబాబు, లోకేశ్ లు చెత్తబుట్టలో పడేశారని పేర్నినాని చెప్పడం ఏమిటి? ఈ రెండు వాదనల్లో ఏది నిజం? పేర్నినాని అసెంబ్లీలో చెప్పింది నిజమైతే సీఐడీ అఫిడవిట్ లో ఫైల్ చేసిన సమాచారమంతా అవాస్తవమేగా అని పట్టాభి ప్రశ్నించారు.

### రింగ్ రోడ్ కి సీఐడీ వింత భాష్యం

సీఐడీ తన అఫిడవిట్లో ఇన్నర్ రింగ్ రోడ్ పై కొత్త భాష్యం చెబుతోంది. ఇన్నర్ రింగ్ రోడ్ నగరం నడిబొడ్డు గుండాకూడా వెళ్లవచ్చని, నగరం బయట నుంచే కాదని సీఐడీ చెప్పడం చూస్తే నవ్వు ఆగడం లేదు. అలానే రాజధాని అమరావతికి ఉపయుక్తంగా విజయవాడ బైపాస్ రెడీగా ఉంటే, దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా చంద్రబాబు ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రతిపాదన తెరపైకి తెచ్చారని కూడా అఫిడవిట్లో ఈ తుగ్లక్ సీఐడీ చెప్పింది. రాజధాని అమరావతికి అనుసంధానంగా విజయవాడ, గుంటూరు, తెనాలి ప్రాంతాలను కలుపుతూ నాటి టీడీపీ ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదన తెరపైకి తెస్తే, సీఐడీ వారేమో ఇన్నర్ రింగ్ రోడ్ అనేది అమరావతి మధ్యగుండా కూడా వెళ్లవచ్చని చెప్పడం సదరు విభాగం అధికారుల మేధా సంపత్తికి నిదర్శనం. ప్రపంచం లో ఎక్కడైనా ఏ నగరానికైనా రింగ్ రోడ్ అనేది నగర సరిహద్దును అనుకొని, దాని చుట్టూ ఏర్పాటు చేయబడుతుంది. ఎక్కడా కూడా నగరాల మధ్యగుండా రింగ్ రోడ్ ఏర్పడదు. కానీ దురదృష్టం కొద్దీ నేడు ఏపీ సీఐడీ వారు రింగ్ రోడ్ అర్థాన్నే మార్చేసే విధంగా వారి అఫిడవిట్లో తుగ్లక్ ఆరోపణలు చేస్తున్నారు. వాళ్లెంత తెలివైన వాళ్లో.., వాళ్ల బుర్రలను పూర్తిగా

- (మిగతా వివరాలు 6లో)

# అప్పుడు వైఎస్.. ఇప్పుడు జగన్.. ఉద్యోగులను ముంచేశారు

## మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ విమర్శ



- కాలిలో ముల్లు తీస్తాడని జగన్ రెడ్డిని సీపీఎస్ ఉద్యోగులు నమ్మినందుకు.. ఇప్పుడు జీపీఎస్ రూపంలో ఏకంగా పెద్ద మేకు గుచ్చాడు
- 2004లో తండ్రి... 2023లో కొడుకు.. పోటీలు పడీ మరీ ఉద్యోగులు, ఉపాధ్యాయలకు తీరని అన్యాయం చేశారు
- సీపీఎస్ గురించి అవగాహన లేకుండా హామీ ఇచ్చామని జగన్ రెడ్డి, సజ్జల చెప్పడం ఉద్యోగుల చెవుల్లో పూలు పెట్టడమే
- 3.50 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు కన్నెర్రజేస్తే జగన్ సర్కార్ ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.
- జరిగిన అన్యాయానికి బదులుగా ఉద్యోగులు.. వారి కుటుంబ సభ్యులు ఓట్లరూపంలో తీర్పు ఇస్తే జగన్ రెడ్డి దుకాణం కట్టేయడం ఖాయం

అమరావతి: జగన్‌రెడ్డి సర్కార్ తాజాగా మరో పెద్ద బండను రాష్ట్ర ఉద్యోగులపై వేసిందని, 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన సీపీఎస్ స్థానంలో ఉద్యోగుల కోసం జీపీఎస్ అమలుకు సంబంధించిన బిల్లును అసెంబ్లీ, మండలిలో వైసీపీ ప్రభుత్వం ఆమోదించడం ముమ్మాటికీ దుర్మార్గమని మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు తండ్రి.. నేడు కొడుకు. ఇద్దరూ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. జగన్ రెడ్డి ఆయన కుటుంబం అదినుంచీ సీపీఎస్ ఉద్యోగులకు అన్యాయం చేస్తూనే ఉంది. 2004లో కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ప్రతిపాదన తీసుకొచ్చినప్పుడు, నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డిని నాటి ప్రభుత్వ ఉద్యోగులంతా, ఓపీఎస్ కు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కానీ నాడు రాజశేఖర్ రెడ్డి అందుకు విరుద్ధంగా సీపీఎస్ కు అనుకూలంగా సంతకం పెట్టారు. దాంతో ఉమ్మడి రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి సీపీఎస్ అమల్లోకి వచ్చింది. ఈ వ్యవహారంలో టీడీపీ మినహా అన్ని పార్టీలు సీపీఎస్ అమలుకే మొగ్గుచూపాయి. జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వారంలోనే సీపీఎస్ రద్దుచేస్తామని నాడు ఉద్యోగులకు హామీ ఇచ్చాడు. సీపీఎస్ రద్దు హామీతో పాటు.. అనేక హామీలిచ్చాడు. కానీ అవేవీ ఈ నాలుగున్నరేళ్లలో అమలు చేయలేదు. పైగా హామీలపై తనను నిలదీస్తున్నారన్న అక్కసుతో ఉద్యోగులతో పాటు ప్రతిపక్షాలు, ప్రజలపై తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడ్డాడని రామకృష్ణ దుయ్యబట్టారు.

### హామీ ఇచ్చేముందు తెలియదా?

జగన్‌రెడ్డి మొత్తంగా అమలు చేస్తానన్న నవరత్నాల్లో సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీ రత్నం కూడా ఒకటి. సీపీఎస్ రద్దు చేస్తానన్న జగన్ రెడ్డి మాటలు నమ్మి, జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఉద్యోగులంతా ఆయనకు బాసటగా నిలిచారు. ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు శాయశక్తులా సహకరించారు. అలాంటి ఉద్యోగుందరికీ ముఖ్యమంత్రి అయిన వెంటనే జగన్ రెడ్డి పంగనామాలు పెట్టాడు. సీపీఎస్ రద్దుచేసి, దాని స్థానంలో పాత ఓపీఎస్ విధానమే అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి... తమ నాయకుడు తెలియక పొరపాటున హామీ ఇచ్చాడని నాలుక మడతేశాడు. సీపీఎస్ రద్దు చేయడం వెనకున్న లోటుపాట్లు.. కష్టాలు తెలియకనే జగన్ రెడ్డి ఎన్నిక లకు ముందు ఉద్యోగులకు హామీ ఇచ్చాడని చెప్పాడు. సజ్జల అలా చెప్పడానికి.. అతనితో అలా చెప్పించడానికి ముఖ్య మంత్రికి.. ప్రభుత్వానికి సిగ్గుందా? సీపీఎస్ గురించి పూర్తిగా తెలియకనే హామీ ఇచ్చామని జగన్ ప్రభుత్వం చెప్పడం ఉద్యోగుల చెవుల్లో పూలు పెట్టడమే. కాలిలో ఉన్న ముల్లు తీస్తాడని జగన్ రెడ్డిని నమ్మిన సీపీఎస్ ఉద్యోగులకు ఈ ముఖ్యమంత్రి పెద్ద మేకు గుచ్చాడు. న్యాయం చేయండని ఎప్పటినుంచో తనను ప్రాధేయ పడుతున్నవారి కళ్లల్లో జగన్‌రెడ్డి నీళ్లు తెప్పిం చాడని రామకృష్ణ విమర్శించారు.

### రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా నాడు చంద్రబాబు ఉద్యోగులు అడిగినవన్నీ ఇచ్చారు

తన వైఫల్యాలు నిలదీస్తూ, ప్రజల్లో తనను దోషిగా నిలబెడుతున్నాడన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులుపెట్టి జైల్లో పెట్టాడు. చంద్రబాబునాయుడు 2014లో ముఖ్యమంత్రి అయ్యాక సీపీఎస్ ఉద్యోగుల బాధలు, సమస్యలు గ్రహించి వారికి న్యాయం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు చనిపోతే, వారి కుటుంబసభ్యులకు మేలు కలిగేలా ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ స్కీమ్‌ను అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబునాయుడు ఒక్కరే. సీపీఎస్ ఉద్యోగి చనిపోతే అతని భార్యకు నెలకు రూ.43వేల వరకు పింఛన్ వచ్చేలా చంద్రబాబు సరికొత్త నిర్ణయం అమలు చేశారు. అలానే రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా ఉద్యోగులు ఇబ్బంది పడకూడదని రూ.2,110 కోట్లతో 43శాతం ఫిట్‌మెంట్ అందించారు. ఉద్యోగులకు అనుకూలంగా దాదాపు 62జీవోలు ఇచ్చారు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన ఉత్సాహం వల్లే, 2019లో వచ్చిన జగన్ సర్కార్‌కు దాదాపు 700 వరకు కేంద్రప్రభుత్వ అవార్డులు లభించాయి. ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేకపోయినా.. టీడీపీ ప్రభుత్వ కృషి, ముందుచూపుతో వచ్చిన అవార్డుల్ని తమ పని తీరుతోనే వచ్చాయని వైసీపీ నేతలు.. మంత్రులు నిస్సిగ్గుగా గొప్పలు చెప్పుకుంటున్నారని రామకృష్ణ తప్పుబట్టారు.

### జగన్ రెడ్డి బటన్ నొక్కుడు అంతా బోగస్..

జగన్ రెడ్డి బటన్ నొక్కుడు అంతా బోగస్ అని ఈ మధ్యనే తెలిసింది. అమ్మఒడి.. రైతు రుణమాఫీ... వైఎస్సార్ చేయూత...వాహన మిత్ర సహా చేతివృత్తి దారులకు అందిస్తున్న ఆర్థికసాయం అంతా కొద్దిమందికే ఇస్తూ.. అందరికీ ఇస్తున్నట్టు అధికారులతో తప్పుడు సంతకాలు పెట్టిస్తున్నారు. 1.20లక్షల మంది సెక్రటేరియట్ ఉద్యోగులు నోరు విప్పితే, పథకాల అమలు పేరుతో ప్రజల్ని నిలువునా వంచిస్తున్న జగన్ రెడ్డి బండారం బట్టబయలవుతుంది. సెక్రటేరియట్ ఉద్యోగులతో కలిపి దాదాపు 3.50లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు కన్నెర్రజేస్తే జగన్ సర్కార్ ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తమకు చేసిన అన్యాయానికి ఉద్యోగులు.. వారి కుటుంబ సభ్యులం దరూ కలిసి 15 లక్షల మంది ఓటర్లు ఒకేసారి తీర్పు ఇస్తే జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఒకేసారి దుకాణం కట్టేయడం ఖాయమని రామకృష్ణ అన్నారు.

### ఉద్యోగ సంఘం నేతలు ఎందుకు నోరెత్తరు? జీపీఎస్ విధానాన్ని సమర్థిస్తున్నారా?

3.50 లక్షల మంది ఉద్యోగులు లబోదిబోమని మొత్తుకుంటుంటే, వారిపై లాఠీ దెబ్బలు పడుతుంటే ఉద్యోగసంఘాల నేతలు మొద్దునిద్ర పోతున్నారా? బండి శ్రీనివాస్.. బొప్ప రాజు వెంకటేశ్వర్లు.. వెంకట్రామిరెడ్డి ఎందుకు ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయలేని దుస్థితిలో ఉన్నారు? ఎవరిని అడిగి ప్రభుత్వం జీపీఎస్ విధానం అమలుకు సంబంధించి బిల్లు తీసుకొచ్చిందో ఉద్యోగ సంఘ నేతలు ఎందుకు ప్రశ్నించరు? ఉద్యోగ సంఘాల సలహాదారుగా ఉన్న వ్యక్తి నెలకు రూ.5లక్షలు తీసుకుంటూ ప్రభుత్వ అన్యాయానికి బలైన ఉద్యోగుల తరుపున ఎందుకు ఒక్కమాటకూడా మాట్లాడలేదు? రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 ప్రకారం ..ఓపీఎస్ విధానం పునరుద్ధరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని తెలిసీ, జగన్ ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు నిర్ణయం తీసుకోలేదో ఉద్యోగులకు సమాధానం చెప్పాలి. పశ్చిమబెంగాల్, పంజాబ్, కర్ణాటక, సిక్కిం సహా అనేక రాష్ట్రాలు ఆర్టికల్ 309ని అనుసరించే ఇప్పటికీ ఓపీఎస్ విధానాన్నే ఉద్యోగులకు అమలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాలకు ఒక బృందాన్ని పంపి, ఓపీఎస్ అమలు సాధ్యాసాధ్యాలు పరిశీలించే ఆలోచన కూడా జగన్ రెడ్డి చేయకపోవడం ముమ్మాటికీ ఉద్యోగులుపై కక్ష సాధించడమే. రూ.13లక్షల కోట్ల అప్పులు తెచ్చిన ఈ ప్రభుత్వం చివరకు అటు ప్రజలకు సక్రమంగా పథకాలు అందించకుండా, ఇటు ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ, ప్రజల సొమ్మును దిగమింగుతున్నది నిజం కాదా? పీఆర్సీ అమల్లో.. డీఏల చెల్లింపులో ఉద్యోగుల్ని మోసగించిన ప్రభుత్వం.. ఇప్పుడు తాజాగా సీపీఎస్ రద్దు హామీని గాలికి వదిలేసి... దాని స్థానంలో జీపీఎస్ తీసుకొచ్చిన ఈ ప్రభుత్వం నిజంగా దున్నపోతు ప్రభుత్వమనే చెప్పాలి. టీడీపీ ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తుంది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ బిల్లుని తెలుగుదేశం పూర్తిగా వ్యతిరేకిస్తోందని రామకృష్ణ స్పష్టం చేశారు.

## ఉద్యోగులంతా మూకుమ్మడిగా ఈ గుడ్డి సర్కార్‌కు వంత పాడాలన్నది పాలకుల ఉద్దేశమా?

సీపీఎస్ రద్దు చేయడం సాధ్యం కాదని చెప్పిన జగన్ ప్రభుత్వం.... కనీసం పాత విధానమైన ఓపీఎస్ అమలుచేయకుండా.. దానికి బదులు జీపీఎస్ విధానం తీసుకు రావడం ద్వారా దాదాపు 7నెలల నుంచి ప్రభు త్వం ద్వారా ఉద్యోగులకు అందాల్సిన నిధుల్ని నిలిపే సింది. తాజాగా వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బిల్లులో పేర్కొన్న అంశాలు కూడా ఎప్పుడు అమలవుతాయనేది ఉద్యోగులకు స్పష్టత ఇవ్వలేదు. సీపీఎస్ విధానంలో ఉండే ఉద్యోగి తన వంతుగా 10శాతం సొమ్ము పొదుపుచేస్తే, దానికి ప్రభుత్వం మరో పదిశాతం ఇచ్చి, ఆఉద్యోగి రిటైరయ్యాక ఆ మొ త్తంలో దాదాపు 60శాతం డబ్బురూపంలో తీసుకునే వెసులుబాటు ఉంది. మిగిలిన 40శాతం ఇతర మార్గా ల్లో తీసుకోవచ్చు. ఆ విధంగా దేశమంతా సీపీఎస్ విధానం అమలుచేస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం జీపీఎస్ విధానం తీసుకురావడం ఉద్యోగులకు తీరని ద్రోహం చేయడమే. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులకు పదవీ విరమణానంతరం ఆర్థిక భద్రత కల్పించడమనేది ప్రభు త్వాల బాధ్యతని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా జగన్ సర్కార్ జీ.పీ.ఎస్ విధానం తీసు కొచ్చింది. జగన్‌రెడ్డి చెబుతున్న గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్)లో పెన్షన్‌కు ఎక్కడ గ్యారంటీ ఉందో ఆయనే చెప్పాలి. జగన్ రెడ్డికి ఉద్యోగులంటే.. మరీ ముఖ్యంగా ఉపాధ్యాయులంటే విపరీతమైన కక్ష ఉంది. వారిని దెబ్బకొట్టాలన్న ఆలోచనలో భాగంగానే జగన్ రెడ్డి సర్కార్ జీపీఎస్ విధానం తెరపైకి తెచ్చిందని స్పష్టంగా అర్థమవుతోంది. జీ.పీ.ఎస్ విధానానికి సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలో 'ప్రవర్తన' అనే మాట వెనకున్న అంతరార్థం ఏమిటో ఉద్యోగులకు ముఖ్యమంత్రి స్పష్టం చేయాలి. ప్రవర్తన అంటే ఉద్యోగులు..మరీ ముఖ్యంగా ఉపాధ్యాయులందరూ వైసీపీ కండువాలు వేసుకొని మూకమ్మడిగా ఆ పార్టీ తరుపున ప్రచారం చేయాలా? అదే జగన్ రెడ్డి అంతరంగిక భావనా? జగన్ సర్కార్ తీసుకొచ్చింది జీపీఎస్ గ్యారెంటీ స్కీమ్ కాదు.. ముమ్మాటికీ అన్ గ్యారెంటీ స్కీమేనని రామకృష్ణ స్పష్టం చేశారు.

(5వ పేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వానికి తాకట్టుపెట్టేసి,ఎంతబాగా జగన్ రెడ్డి చెప్పిందానికి డూడూబసవన్నలా తలాడిస్తున్నారో ఇక్కడే అర్థమవుతోంది. ఇక్కడ సీఐడీ చెప్పేదాని ప్రకా రం ఒక రింగ్‌రోడ్‌ని రింగ్ రోడ్డులా నిర్మించాలను కోవ డమే చంద్రబాబు చేసిననేరం. గొప్ప మేధావులైన సీఐడీ అధికారులు వేసిన అఫిడవిట్లో విజయవాడ నగర ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎప్పుడో 2010లో రాష్ట్ర విభజనకు పూర్వం రూపకల్పన చేసిన బైపాస్‌ను రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్‌గా పరిగణించాలని ప్రతిపాదించడం ద్వారా సీఐడీ కోర్టులో దఖలు పరిచిన అఫిడవిట్ మొత్తం పెద్ద జోక్‌గా మారిందనే చెప్పాలి. బైపాస్‌కు.. ఇన్నర్ రింగ్ రోడ్‌కు తేడా తెలియని ఇలాంటి మేధావులు మరలా ఢిల్లీ వెళ్లిమరీ అక్కడి మీడియాకు నిస్సిగ్గుగా అసత్యాలు చెబుతారని పట్టాభి ఎద్దేవా చేశారు.

### రాష్ట్రాభివృద్ధికి కీలకంగా ఐఆర్ఆర్‌పై చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం తప్పా

కన్సల్‌టెన్సీ వారు ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ కోసం మూడు ప్రతిపాదనలు చేయగావాటిలో ఉత్తతమైన ప్రతిపాదనను చంద్రబాబు, నాటి ప్రభుత్వ ఉన్నతాధికారులతో కూడిన సీఆర్డీఏ కార్యవర్గం ఆమోదించగా, దానిపై

## ఐఆర్ఆర్‌పై ప్రభుత్వ వాదన మొత్తం..

# అసత్యాలు.. అభూత కల్పనలే

నేడు అకారణంగా నిందలు మోపుతున్నారు. వాస్తవాలు పరిశీలిస్తే నాటి ప్రభుత్వం ఎంపిక చేసిన అప్షన్ పూర్తిగా అమరావతి నగర సరిహద్దుల గుండా వెళుతూ, ఎక్కడా నగర అంతర్గత ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగనీయకుండా రూపొందింపబడింది. స్టుప్ వారు ప్రదిపాదించిన మరో అప్షన్లో కొంతభాగం అమరావతి నగర సరిహద్దు లోపల పయనిస్తూ అంతర్గత రోడ్డుగా కూడా వ్యవహరిస్తుంది. కానీ ఆ ప్రతిపాదన అమలైతే రింగ్ రోడ్ పై పయనించే భారీ వాహనాల వల్ల ఏర్పడే కాలుష్యం, ట్రాఫిక్ నగరంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, తద్వారా అమరావతి నగర ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని భావించి కొంత తక్కువ ఖర్చుతో ఈ ప్రతిపాదన అమలయ్యే అవకాశం ఉన్నా కూడా, ప్రజల సౌకర్యార్థం తిరస్కరించారు. ఆనాటి ప్రభుత్వం ఎంపిక చేసిన రింగ్ రోడ్ అలైన్మెంట్ ప్రతిపాదన అమలుకు మిగతా ప్రతిపాదనల కంటే దాదాపు రూ.780కోట్లు ఎక్కువ ఖర్చు అవుతున్నా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న రాజధానిలో భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రజలను సౌకర్యవంతంగా ఉంచాలన్న మంచి ఆలోచనతో ఆమోదం తెలిపారు. దాని ద్వారా రాజధాని నగరంలో భవిష్యత్‌లో విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా నివారించడం జరిగింది. హైవేలకు సంబంధించిన ట్రాఫిక్ ఎక్కడా రాజధాని నగరంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తపడటం జరిగింది. దానికే రూ.780 కోట్లు అదనంగా ఖర్చు అయ్యేలా చంద్రబాబు వ్యవహరించారని ఈ ప్రభుత్వం..బుద్ధిలేని సీఐడీ ఆరోపిస్తున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా, రాష్ట్రాభివృద్ధికి కీలకమైన ఒక నిర్ణయం తీసుకుంటే అది తప్పా? అది కూడా కేవలం నిర్ణయమే తప్ప, ఎక్కడా ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్ట్ భౌతికంగా అమల్లోకి రాలేదు.. పైసా ఖర్చు చేయలేదు...ఎకరా భూమి సేకరించలేదు. ప్రస్తుత ప్రభుత్వం తమ రంగుల పిచ్చి తీర్చుకోవడం కోసం రాష్ట్రంలోని కొన్ని వేల భవనాలపైన రంగుల వేయడానికి చేసిన ఖర్చుతో పోల్చినా.. పత్రికా ప్రకటనలకోసం గత నాలుగున్నరేళ్లలో తగలేసిన ఖర్చుతో పోల్చినా.. చంద్రబాబు ఇన్నర్ రింగ్ రోడ్ కి పెట్టదలుచుకున్న ఖర్చు నామమాత్రమేనని పట్టాభి స్పష్టం చేశారు.

### ఇన్నర్ రింగ్ రోడ్ ఎక్కడుందో పేర్ని నాని ప్రజలకు చూపించగలడా?

ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలియచేస్తూ నేడు 20 డాక్యుమెంట్లతో పూర్తి సమాచారం ప్రజలముందు ఉంచాము. మా సమాచారం పరిశీలించాక పేర్ని నాని తాను చెబుతున్న ఇన్నర్ రింగ్ రోడ్ ఎక్కడుందో ప్రజలకు చూపించాలి. ఒక్క ఎకరం సేకరించకుండా, ఎక్కడా నిర్మాణమే మొదలుకాని ఇన్నర్ రింగ్ రోడ్ అటునుంచి ఇటు వచ్చింది... ఫలానా నాయకులు.. వారి సంస్థల పక్కగా వెళ్లిందని పేర్ని నాని పిచ్చి వాగుడు వాగడం ఆయన మతి భ్రమణానికి నిదర్శనం ఈ ప్రభుత్వం రాష్ట్రంలోనే లేవంటున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు మేం ప్రత్యక్షంగా చూపిస్తాం..పేర్ని నాని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రంలో ఉంది అన్న ఇన్నర్ రింగ్ రోడ్ ఎక్కడుందో మాకు చూపిస్తే, నేనే స్వయంగా ఆయన వాహనం ఎక్కి మరీ ఆయనతో ఇన్నర్ రింగ్‌రోడ్‌పై చక్కర్లు కొడతానని పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు.

# రాజన్నదొర అవినీతిని ప్రజాక్షేత్రంలో ఎండగడతా!

## పదవి కోసం గిరిజనులకు ద్రోహం చేస్తున్నారన్న ధారు నాయక్

- వారికి దక్కాల్సిన సొమ్మును, రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాల్ని దక్కకుండా చేస్తున్న రాజన్నదొరని వదిలిపెట్టను
- నాపై అక్రమకేసులు పెట్టించి కక్షసాధింపులకు పాల్పడుతున్నాడు
- ఈ అక్రమకేసులను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళతాను
- గిరిజన గురుకులాల్లో పనిచేసే ఏ.ఎన్.ఎం పోస్టుల భర్తీ వ్యవహారంలో మంత్రి పేషీ లంచాలు తీసుకుంటున్నది నిజం కాదా?



అమరావతి: ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రా..లేక కేవలం తన నియోజకవర్గానికా అనే సందేహం గిరిజన జాతికి కలుగుతోందని, ఈ ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న అన్యాయం.. ద్రోహంపై మాట్లాడుతున్నానన్న అక్కసుతోనే రాజన్న దొర తనపై అక్రమకేసులు పెట్టించి కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడని, ఈ కేసుల గురించి తాను జాతీయ ఎస్టీ కమిషన్ కు తెలియచేయడంతో పాటు, రాజన్న దొర అవినీతిని, గిరిజనులకు ఆయన చేస్తున్న ద్రోహాన్ని ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో ఎండగడతానని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ధారు నాయక్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాటాడుతూ తనపై కుట్రపూరితంగా రాజన్నదొర పెట్టించిన అక్రమ కేసులను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళతానన్నారు.నాలుగున్నరేళ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై.. ఈ ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న ద్రోహంపై తాను గొంతెత్తడాన్ని ఉపముఖ్యమంత్రి రాజన్నదొర జీర్ణించుకోలేక పోతున్నారు. నా ఇంటికి సాలూరు పోలీసుల్ని పంపించి మరీ 41 ఏ నోటీసులు ఇప్పించిన రాజన్న దొర, నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం గిరిజనులకు ఏం చేసిందో చెప్పగలడా? టీడీపీ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకంగా అమలు చేసిన 16 సంక్షేమ పథకాలు జగన్‌రెడ్డి అన్యాయంగా ఎత్తేస్తే.. ఇంతవరకు నోరెత్తలేని అసమర్థుడు రాజన్న దొర. నాలుగున్నరేళ్లలో గిరిజనులకు ఈ ప్రభుత్వం గానీ.. తాను గానీ ఏం చేశారో రాజన్నదొర చెప్పాలి. తన అసమర్థత... చేతగానితనాన్ని ప్రశ్నించడాన్ని ఆయన ఓర్చుకోలేకపోతున్నాడు. తన సొంత గ్రామం లో గిరిజన విద్యార్థుల కోసం పాఠశాల పెట్టించలేని వ్యక్తి.. గిరిజనులకు న్యాయం చేస్తాడా? రాజన్నదొర నాపై సాధిస్తున్న కక్ష సాధింపులు.. గిరిజనులపై సాధిస్తున్నవేనని ధారు నాయక్ స్పష్టం చేశారు.

గిరిజన గురుకులాల్లో పనిచేసే ఏ.ఎన్.ఎం పోస్టుల భర్తీ వ్యవహారంలో మంత్రి పేషీ చేతివాటం ఉందనేది నిజం కాదా? ఏకలవ్య గురుకుల పాఠశాలలకు కేంద్రం కేటాయించిన రూ.16 కోట్ల నిధులు ఏమయ్యాయో ఉపముఖ్యమంత్రి సమాధానం చెప్పగలడా? రాజన్న దొర కేవలం సాలూరు నియోజకవర్గానికి మాత్రమే ఉపముఖ్యమంత్రా... లేక రాష్ట్రం మొత్తానికా అని ప్రశ్నిస్తున్నాం. గిరిజన జాతికి తీవ్ర అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ తన పదవిని కాపాడుకుంటున్న రాజన్నదొర మంత్రిగా ఉన్నా...లేకున్నా ఒకటే. గిరిజనులకు న్యాయం చేయలేని పదవిలో కొనసాగుతున్నందుకు నిజంగా రాజన్నదొర సిగ్గుపడాలి. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేని ఈ అసమర్థ ప్రభుత్వ నిర్వాకంతో గిరిపుత్రులు మనసు చంపుకొని బతుకు దెరువు కోసం గంజాయి సాగు వైపు మళ్లారు. గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లోని అసుపత్రుల్లో నియమించిన సిబ్బందిని ఈ ప్రభుత్వం మైదాన ప్రాంతాలకు బదిలీ చేయిస్తే దానిపై ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజన్నదొర స్పందించ లేదు. గిరిజన సంక్షేమం కోసం కేంద్రం నుంచి వచ్చే ఎన్.ఎస్.డీ.ఎఫ్ నిధుల్ని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని ఈ ప్రభుత్వం దారి మళ్లించినా రాజన్న దొర స్పందించడు. టీడీపీ ప్రభుత్వం తండాల ను గ్రామాలుగా గుర్తించి, అక్కడ అన్ని వసతులు కల్పిస్తే.. ఈ ప్రభుత్వం వచ్చాక గిరిజన గ్రామాలకు, తండాలకు కనీసం రోడ్లుకూడా లేకుండా చేసింది. చంద్రబాబు గిరిజనులకు ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాలిస్తే.. జగన్ సర్కార్ కేవలం వైసీపీకి కొమ్ముకాసే వారికే ఆ పట్టాలిచ్చి, నిజమైన గిరిజనుల నోట్లో మట్టికొట్టిందని ధారు నాయక్ వివరించారు.

గిరిజన సంక్షేమంపై ఏనాడైనా రాజన్నదొర గానీ...ముఖ్యమంత్రి గానీ సమీక్షించారా? ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ రెడ్డి విస్మరించాడు. ఆనాడు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పి...నేడు 200 యూనిట్లు దాటితే గిరిజనులు బిల్లులు చెల్లించాల్సిందే అంటున్నాడు. అంటువ్యాధులు.. విషజ్వరాలకు గిరిజనులు బలైపోతున్నా.. ఈ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్యసేవలు అందించడం లేదు. గిరిజన ప్రాంతాల్లోని అసుపత్రుల్లో సిబ్బంది నియామకానికి రాజన్నదొర ముడుపులు తీసుకుంటున్నారనే సమాచారం ఉంది. దానిపై వాస్తవాలు బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపిన ఈ ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఎస్టీ విభాగం గట్టిగా బుద్ధి చెబుతుంది. ఈ దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ అవినీతి పాలన పోవాలన్నదే గిరిజనుల నినాదం అని ధారు నాయక్ తేల్చి చెప్పారు.

## చంద్రబాబును అవమానిస్తూ జగన్ శునకానందం పొందుతున్నారు

- ఆనంద్ బాబు విమర్శ



బాపట్ల: అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేల చేత టీడీపీ అధినేత చంద్రబాబును అవమానిస్తూ ముఖ్యమంత్రి జగన్ శునకానందం పొందుతున్నారని మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తండ్రి రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అక్రమ కేసుల్లో ముద్దాయిగా జైలు జీవితం అనుభవించిన వ్యక్తి జగన్ అని అన్నారు. జరగని స్కిల్ స్కాం జరిగినట్టుగా వైసీపీ ప్రభుత్వం ప్రచారం చేస్తోందన్నారు. చంద్రబాబుపై కక్షపూరిత వ్యవహారం ప్రజలకు తేటతెల్లమయిందన్నారు. చంద్రబాబుపై స్కిల్ స్కాం కేసు, నారా లోకేష్‌పై ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పెట్టి జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ఓటమి తప్పదు అన్న భయంతోనే అక్రమ కేసులతో అరెస్టులు చేస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేష్‌ను అరెస్టు చేస్తే టీడీపీ నిర్వీర్యం అయిపోతుందని జగన్ భ్రమపడుతున్నారన్నారు. టీడీపీ ఇలాంటివి ఎన్నో ఒడిదుడుకులు చూసి దెబ్బలు తిని రాటు తేలి ఉందన్నారు. జగన్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సమయం కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాగా మళ్లీ ప్రజల్లోకి వస్తారన్నారు. చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు

**చంద్రబాబుకు మద్దతుగా పెనమలూరులో బోడె ప్రసాద్ ఆమరణ దీక్ష**

**సంఘీభావం తెలిపిన ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు**



పెనమలూరు (చైతన్యరథం): జగన్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా పోరంకిలోని తన నివాసంలో బోడె ప్రసాద్ ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ... సీఎం జగన్‌కు మీడియా సహాయం లేదు అంటున్నారు. సాక్షి ఎవరి మీడియా వైసీపీ అనుకూల మీడియా కాదా? అని ప్రశ్నించారు. పోలీసులతో ప్రజా ఉద్యమాలు అణచివేయిస్తున్నారని, ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తే వైసీపీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమౌతుందన్నారు.

**రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోంది : దేవినేని ఉమా**

రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. జగన్ మోహన్‌రెడ్డి చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైఎస్‌ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ లక్ష కోట్ల అవినీతి చేశారని సీబీఐ కేసు పెట్టింది. రూ.43 వేల కోట్లు సీబీఐ అధికారులు జప్తు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా చంద్రబాబుని అరెస్టు చేశారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల ఏం చెబితే అదే పోలీసులు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ చర్యలను ఖండిస్తే టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారు." అని ధ్వజమెత్తారు

**ఎన్నికల్లో ఉద్యోగులు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారు : కొల్లు రవీంద్ర**

విలువలు కలిగిన నేత చంద్రబాబు అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబుకు మద్దతుగా పోరంకిలో తన నివాసంలో బోడె ప్రసాద్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. దీనికి కొల్లు రవీంద్ర సంఘీభావం తెలిపి మాట్లాడారు. "మన జిల్లాలో బోడె ప్రసాద్ ఆమరణ దీక్ష చేయడం అభినందనీయం. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట చంద్రబాబు పేరు లేదు. తర్వాత ఆయన పేరు నమోదు చేశారు. ప్రపంచంలో తెలుగు వాళ్లు అనేక ఉన్నత పదవులు అనుభవిస్తున్నారు అంటే దానికి చంద్రబాబు పునాదులు వేశారు. గ్రామ వాలంటీర్లకు సాక్షి పేపర్ వేయమని వైసీపీ ప్రభుత్వం చెబుతుంది. కొడాలి నాని బూతులు కోసం ప్రెస్ మీట్ పెడుతున్నారు. పేర్నినాని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వైసీపీకి అభ్యర్థులే లేరు. ఎన్నికల్లో ఉద్యోగులు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

## ఏపీ రాష్ట్ర రైతు సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ కన్నుమూత



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ బాబు కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏళ్లు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన... విజయవాడలోని ఓ ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా కలిదిండి మండలం కొండూరు. రైతు సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన అయన రైతు నేతగా గుర్తింపు పొందారు. కృష్ణా జిల్లా డీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా కూడా ఆయన పని చేశారు. నాగేంద్రనాథ్ భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులు కొండూరుకు తీసుకొచ్చారు.

## బెయిల్ పై జగన్ 10 ఏళ్లు ఎలా బయట ఉన్నాడు?

వ్యవస్థల్ని మేనేజ్ చేయకుండానే ఇది సాధ్యమా? గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తాను చట్టబద్ధం గానే మాట్లాడానని, ఏ న్యాయమూర్తినీ కించపరచలేదని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. జగన్ వ్యవస్థల్ని మేనేజ్ చేస్తున్నాడు అని తాను అన్న మాటల్లో ఎలాంటి తప్పు లేదన్న ఆయన... ఆ మాటలకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. జెయిల్‌పై జగన్ 10ఏళ్లు ఎలా బయట ఉన్నాడు..? వ్యవస్థల్ని మేనేజ్ చేయకుండానే ఇది సాధ్యమా అని నిలదీశారు. నోటీసులు వచ్చాక వాటిని పరిశీలించి అప్పుడు మాట్లాడతానని గోరంట్ల తెలిపారు. సీజేఐని సైతం కించపరిచిన చరిత్ర వైసీపీ నేతలదని బుచ్చయ్య చౌదరి అగ్రహం వ్యక్తం చేశారు. సీజేఐని కించపరిచిన కేసులో ఎంతమంది వైసీపీ నాయకులపై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం పెట్టే నిలబడని తప్పుడు కేసులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. నియంతలు, ప్రజలకు మధ్య జరిగే పోరాటంలో విజయం ప్రజలదేనని పేర్కొన్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టి వైసీపీ పొందేది తాత్కాలిక ఆనందమేనన్నారు. ఎలాగూ ఓడిపోతున్నాం కాబట్టి తెలుగుదేశంపై బురదజల్లి పోవాలన్నది వైసీపీయోచన అని గోరంట్ల బుచ్చయ్యచౌదరి వెల్లడించారు.

# సత్యం వధ.. ధర్మం చెర

## అధికారాన్ని వాడుకుంటూ చంద్రబాబుపై అవినీతి మచ్చ మోపే ప్రయత్నం - ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమంగా గెలిచేది ధర్మమే

### చంద్రబాబు బయటకు వచ్చే వరకు పోరాటం ఆగదంటూ 16వ రోజూ హోరెత్తిన శ్రేణులు

అమరావతి: దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలని అనునిత్యం శ్రమించే చంద్రబాబును జైల్లో పెట్టడం ద్వారా జగన్ రెడ్డి తన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నారు.. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎటువంటి అవినీతి మచ్చ లేని రాజకీయ నాయకుడు చంద్రబాబు మాత్రమే.. అలాంటి వ్యక్తిపై జగన్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ఎదురొడ్డి నిలవడం కష్టమని భావించే, ఎన్నికల సమయంలో రాజకీయంగా వేధించేందుకు సిద్ధమయ్యారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా 16వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రపంచంలో మొట్టమొదటిసారి ఒక నాయకుడి కోసం ప్రపంచం మొత్తం నిరసనలు తెలియజేయడం చూస్తున్నాం. చంద్రబాబు జగన్ రెడ్డిలా బెయిల్ మీద బతికే వ్యక్తి కాదు. ధర్మం కోసం తాను చేయని తప్పు కోసం చంద్ర బాబు పోరాడుతున్నారు. తప్పు ఒప్పు కోండి శిక్ష తగ్గుతుంది అన్న సీఐడీ అధికారుల మాటలకు నా తప్పేంటో ఆధారాలతో చూపించి ఎంత శిక్ష అయినా వేసుకోండని అధికారులకే ఛాలెంజ్ చేసిన ఆయన నిజాయితీ జగన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా,ఎన్ని కుట్రలు చేసినా 2024లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరేయడం తథ్యమన్నారు. పొన్నూరు నియోజకవర్గంలోని మామిళ్ళపల్లి, వెల్లలూరు, మునిపల్లె, పచ్చలతాడిపర్రు గ్రామాలలో నియోజకవర్గ ఇంఛార్జి ధూళిపాళ్ల నరేంద్ర సైకిల్ యాత్ర చేపట్టారు.

పెనమలూరు నియోజకవర్గంలో నియోజక వర్గ ఇంఛార్జి బోడె ప్రసాద్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా, నియోజకవర్గాల ఇంఛార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. పెనుగొండ నియోజకవర్గంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి పెనుకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్ష, అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్ల పాలెంలో మత్స్యకారులతో కలిసి పొలిట్ బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు జల దీక్ష చేపట్టారు. గ్రామ దేవతలకు ముర్రాటలు సమర్పించి మహిళల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందులలో బీటెక్ రవి అధ్వర్యంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ గిరిజన వేషాధారణతో వినూత్నంగా హాజం య్యా ఓరు. దాసరి దేవేంద్ర అర గుండుతో నిరసన తెలిపారు. నర్సీపట్నం నియోజక వర్గంలో 24వ వార్డు శివపురం మరియు అయ్యన్నపాలెం తెలుగు మహిళలు తలుపులమ్మ తల్లికి పసుపు కుంకుమ సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూతలపట్టు నియోజకవర్గంలో అర్ధనగ్నప్రదర్శనతో నిరసన తెలియజేశారు. పలమనేరులో తలకిందులుగా నిలబడి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఆదోని నియోజకవర్గంలో ఇన్చార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో గాడిదలకు వినతి పత్రం ఇచ్చి, ఇప్పుడైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని కక్షపూరితమైన చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం రిలే నిరాహార చేపట్టారు. 45వ డివిజన్ ఇంచార్జ్, పి.వి.ఫణి కుమార్, డివిజన్ అధ్యక్షులు గంజాల రవికుమార్ అర్థ నగ్న ప్రదర్శన, అరగుండు, అర మీసంతో వినూత్నంగా నిరసన తెలియజేశారు. మచిలీపట్నంలో సిటీ లైట్ చర్చ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి, చర్చి ఫాదర్ ఐపీసీ కరుణ కుమార్ అధ్యక్షతన ఉపవాస దీక్ష చేపట్టారు. పత్తికొండ పట్టణంలో కాకతీయ కమ్మవారి సేవా సంఘం అధ్వర్యంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కర్నూల్ రోడ్డు నందు అంబేద్కర్ సర్కిల్ వరకు నల్ల జెండాలతో సైకో పోవాలి సైకిల్ రావాలంటూ సంఘీభావ ర్యాలీ చేపట్టారు.

కొత్తపేట నియోజకవర్గంలో ఓ అంబేద్కర్ మహాశయా నీవు రాసిన రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు కావడంలేదు. జగన్ రెడ్డి జంగిల్ రాజ్యంలో కక్ష సాధింపులే పాలన అనేలా పరిపాలన సాగుతోందంటూ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీ.వీ.ఆంజనేయులు ఆధ్వర్యంలో వినుకొండ పట్టణంలో నల్ల బ్యాడ్జీలు కట్టుకుని మౌన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మడకశిరలో ఇంఛార్జి గుండుముల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.మాడుగుల నియోజవర్గంలో ఇంచార్జ్ పీవీజీ కుమార్ అధ్వర్యంలో కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనపర్తిలో నియోజకవర్గ ఇంఛారి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన చేశారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ దేవీచౌక్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కస్తాలలో తెలుగు మహిళల జలదీక్ష చేశారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరుతూ పుట్టిపాటి అంజనేయస్వామి గుడిలో తెలుగు మహిళల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండల శివారు హంసలదీవి బీచ్ వద్ద టిడిపి, జనసేన శ్రేణులు జలదీక్ష చేపట్టారు.

ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలువ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, ఎన్.ఎండి షరీఫ్, రెడ్డెప్ప గారి శ్రీనివాసులురెడ్డి, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, బుద్దా నాగజగదీశ్వరరావు, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రాఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీ.వీ ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, బి.కె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, మాజీ మంత్రి పరిటాల సునీత, కె.ఎస్ జవహార్, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
















## జగన్‌రెడ్డితో అదానీ భేటీ.. ఇంకా ఏమి దోచి పెట్టాలనుకుంటున్నారు!

**అంతా రహస్యం?**

అమరావతి: ఏపీ సీఎం జగన్‌రెడ్డిని పారిశ్రామికవేత్త గౌతం అదానీ కలిశారు. అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో గురువారం విజయవాడ వచ్చిన ఆయన నేరుగా తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లారు. ఇక్కడ ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. గౌతం అదానీ ఏపీకి రహస్య పర్యటనలు చేయడం ఇదే మొదటి సారి కాదు. చాలా సార్లు వచ్చారు. జగన్‌తో మాట్లాడి వెళ్లారు. కానీ ఎందుకు వచ్చారు.. ఏం చేశారు.. ప్రభుత్వ పని మీదనా.. వ్యక్తిగత పని మీదనా అన్న విషయాలు సీఎంవో కానీ.. క్యాంప్ ఆఫీస్ వర్గాలు కానీ ఎప్పుడూ ప్రకటించలేదు. ఈ సారి కూడా ప్రకటిస్తారని అనుకోవడం లేదు. అయితే గన్నవరం ఎయిర్ పోర్టు నుండి ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చి మరీ వీఐపీ హోదాలో ఆయనను తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్లడంతో విషయం బయట పడింది. అదానీ గ్రూప్ కు ఏపీలో ఎన్ని ఆస్తులు కట్టబెట్టారో చెప్పాల్సిన పని లేదు. గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టు దగ్గర నుంచి విశాఖలో డేటా సెంటర్ పేరుతో కొండల్ని కట్టబెట్టేశారు. నిబంధనలకు విరుద్ధంగా సేల్ డీడ్ కూడా చేసి ఇచ్చారు. అదానీ కోరుకున్నారని కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్ కూడా ఇచ్చేయాలనుకున్నారు. చివరికి ఏమయిందో వెనక్కి తగ్గారు. ఇప్పటికే సంప్రదాయేతర విద్యుత్ ఒప్పందాల పేరుతో అదానీకి పెద్ద ఎత్తున భూములు ఇచ్చారు. విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నారు. కొత్తగా ఎలాంటి ప్లాన్లు వేస్తున్నారో తెలియదు. ఎందుకంటే జగన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు ఏపీ ఎవరికీ తెలియదు. రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారా.. అమ్ముతున్నారా అన్నదానిపై స్పష్టత ఉండదు. జీవోలు బయటకు రావు. ప్రజలకు ఏమీ తెలియకుండా అన్నీ సాగిపోతూ ఉంటాయి.

# మాకొద్దు బాబోయ్ ఈ జగన్!

జగన్ రెడ్డి అవినీతి, అరాచక పాలన చూసి ప్రజలంతా భరించలేం అంటున్నారు. వైసీపీ మాత్రం జగన్ నే మళ్లీ భరించాలని వేడుకుంటున్నారు. మీరు ఎన్నిసార్లు గేర్లు మార్చినా ప్రజలు నమ్మరు. మీ తలరాతలు మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో పగ, ప్రతీకారాలతో అన్ని రంగాలను నాశనం చేశారు. అన్ని వర్గాలను సమస్యల వలయంలోకి నెట్టారు. జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని ప్రజల ముందు మోకరిల్లారు. ఇక ప్రజలు ఎలాంటి ఛాన్స్ ఇవ్వడానికి సిద్ధంగా లేరు. నిన్నగాక మొన్న ఇండియా టుడే సీ ఓటర్ నిర్వహించిన సర్వేలో వైసీపీకి 3 ఎంపీ స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయల్కెంది. ఇప్పుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు మరో కొత్త నాటకానికి తెరతీశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలను ఎదిరించి మెజారిటీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. అంతకుమునుపు జరిగిన శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో జగన్ రెడ్డిలో ఓటమిభయం మొదలైంది. అభద్రతాభావంతో ప్రజలను మభ్యపెట్టేందుకు పగటివేషగాళ్లలా రకరకాల రూపాలతో వస్తున్నారు. మాకొద్దు బాబోయ్ ఈ జగన్ అని ప్రజలు తిరస్కరిస్తున్నారు. గతంలోనూ మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ పేరుతో కార్యక్రమాలను ప్రారంభించగా ప్రజల నుంచి స్పందన కరువైంది. బలవంతంగా స్టిక్కర్లు అంటించారు. కానీ ఆ స్టికర్లు ఇప్పుడు ఒక్కటీ కూడా కనిపించడం లేదు. గడప గడపకు కార్యక్రమంలో ఎక్కడికక్కడ ఆ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలను నిలదీశారు. పార్టీ కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు తేడా తెలియకుండా పోయింది. ప్రభుత్వం వద్ద జీతాలు తీసుకుంటున్న వాలంటీర్లు పార్టీ కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారు?

రాష్ట్రానికి జగన్‌రెడ్డి పాలన ఒక పీడకలలా మారింది. నాలుగున్నరేళ్ల పాలనలో ఇబ్బందిపడని వర్గమంటూ ఏదీ మిగల్లేదు. నిన్ను ఎందుకు భరించాలి జగన్ అని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ ఆంధ్రాకు ఎందుకు కావాలో వైసీపీ సమాధానం చెప్పాలి. జగన్ వద్దని చెప్పడానికి సవాలక్ష కారణాలు ఉన్నాయి. ఏటా జాబ్ కేలండర్ ప్రకటిస్తామని, 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? మద్య నిషేధం చేస్తానని మాట తప్పి నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నందుకా? సీపీఎస్ రద్దు చేయకుండా ఉద్యోగులను మోసం చేసినందుకా? ప్రత్యేక హోదాను, రైల్వేజోన్ తెచ్చినందుకా? రైతు భరోసాను రైతు దగాగా మార్చినందుకా? 3వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినందుకా? మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోనందుకా? రూ.11 కోట్లు పెట్టి నిర్మించిన ప్రజావేదిక కూల్చి వేసినందుకా? అధికారంలోకి రాగానే అమరావతిని అటకెక్కించి మూడు రాజధానుల ముసుగులో రాజధాని లేని రాష్ట్రంగా మార్చినందుకా? రివర్స్ టెండరింగ్ తో సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసినందుకా? గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేస్తే.. మీ పాలనలో నాలుగున్నరేళ్లలో 4 శాతం పనులు కూడా పూర్తి చేయనందుకా? నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని నలభై ఏళ్లు వెనక్కి నెట్టి ఏ ముఖం పెట్టుకుని మళ్లీ జగనే కావాలని మీరు ప్రజల్లోకి వెళ్తారు?

రోడ్ల పరిస్థితి మీ పాలనలో అధ్వానంగా మారాయి. జగన్ రెడ్డి లూటీ కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారు. టారిఫ్ ల కుదింపు, స్లాబుల మార్పు, ఫిక్స్‌డ్ ఛార్జీలు, అదనపు డిపాజిట్లు రూపంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. మీ ప్రభుత్వ అవినీతి, దుబారా కారణంగా 10 లక్షల కోట్ల అప్పు చేశారు. విద్యుత్, ఆర్టీసీ, యూజర్ ఛార్జీలు, వాహనాల రిజిస్ట్రేషన్ ఛార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంచారు. చెత్త పన్ను, మంచినీటి పన్ను, మురుగు కాలువల పన్ను, ఖాళీ స్థలాల పన్ను లాంటి 24 రకాల పన్నుల రూపంలో రూ.2 లక్షల కోట్లు భారాలు మోపారు. గతంలో దళితులకు అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. 33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లించారు. 12 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. తెచ్చిన అప్పుల్లో, పెంచిన పన్నుల్లో లక్షల కోట్లు దిగమింగారు. సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఆసరా పేరుతో మహిళా సంఘాలకు టోకరా వేశారు. రూ.3వేల పెన్షన్ హామీపై మోసం చేశారు. ఆరోగ్యశ్రీని జగన్ రెడ్డి అనారోగ్యశ్రీగా మార్చారు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.41 వేల కోట్లు అప్పు తెచ్చారు. పేదలందరికీ ఇళ్లు పేరుతో లబ్ధిదారుల్ని అప్పులపాలు చేస్తున్నారు. రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారు.

ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు చేపట్టి తీవ్రమైన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ అంటూ గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ స్కామ్ లు గా అభివర్ణిస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారు. లోకేష్ ను కూడా అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను అనేక రూపాల్లో వేధింపులకు గురిచేస్తున్నారు. జగన్ రెడ్డికి అంటిన అవినీతి మరకలను అందరికీ అంటించాలని ఉబలాటపడుతున్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ప్రత్యర్థులను అణచివేయడమే ఏకైక అజెండాగా పెట్టుకున్నారు. నాలుగున్నరేళ్లలో 70 మందికి పైగా టీడీపీ కార్యకర్తలను హతమార్చారు. వివేకా హత్య కేసులో నిందితుడైన ఎంపీని, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని కాపాడుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై వేలాది కేసులు నమోదు చేశారు. అవినీతి ఆంధ్రప్రదేశ్ గా మార్చి విశాఖలో జగన్ రెడ్డి అండ్ కో రూ.40 వేల కోట్ల విలువైన భూముల్ని కబ్జా చేశారు. ఇసుక మాఫియా ద్వారా రూ.12 వేల కోట్ల కుంభకోణం జరిగింది. ఒకప్పుడు అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గంజాయిప్రదేశ్‌గా మారింది. నాలుగేళ్లలో రూ.లక్ష కోట్ల విలువైన ఎర్ర చందనం విదేశాలకు తరలించారు. బియ్యం అక్రమ రవాణ ద్వారా రూ.7వేల కోట్లు దోచుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఇల్లు కూడా అమ్ముకొనే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి అనతికాలంలోనే రూ.3లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఎలా సంపాదించారు?



మన్నవ సుబ్బారావు

అత్యంత ప్రజాదరణతో 151 సీట్లను గెలుచుకుని అధికారంలోకి వచ్చిన జగన్ కు ప్రజల్లో ఇంత వ్యతిరేకత ఎందుకు వచ్చింది? ఆయనలో ఉన్న అహంకారం, పైశాచికత్వమే ఇందుకు కారణం. మాటతప్పను మడమ తిప్పను అంటూనే పదేపదే మాటమార్చారు. నీతివంతమైన పాలన అందిస్తానని చెప్పి అవినీతి, అక్రమాలను రుచిచూపిస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని బానిసలుగా, భజంత్రీలుగా మార్చారు. ప్రతిపక్షాలపై సీఐడీని, ఏసీబీని ప్రయోగించి అక్రమంగా అరెస్ట్ లు చేసి నిర్బంధిస్తున్నారు. బాదుడే బాదుడును ప్రజలు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు. రాష్ట్ర సంపదను సంక్షేమం ముసుగులో పందేరం చేస్తున్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి పన్నులు పెంచి ప్రజల నడ్డివిరిచారు. నాలుగున్నరేళ్లలో 450 మోసాలు చేశారు. ఓటమి భయంతో కొత్త నాటకాలకు తెరతీస్తున్నారు. మీ తుగ్లక్ పాలన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. మీ సొంత పార్టీ ఎమ్మెల్యేలే తిరుగుబాటు చేస్తున్నారు. మీరు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. మీరు రాష్ట్రానికి అవసరం లేదనడానికి ఇంతకంటే ఏం రుజువులు కావాలి. మీకు అంతిమ గడియలు దాపురించాయి. మిమ్మల్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## అంకుశం సినిమాలో రామిరెడ్డికి పట్టినగతే గుడివాడ నానికి కూడా.. : దేవినేని ఉమ వార్నింగ్

విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు, లోకేష్ లతో పాటు వారి ఇంట్లోని మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడుతున్న కొడాలి నానికి అంకుశం సినిమాలో విలన్ రామిరెడ్డికి పట్టిన గతే గుడివాడ నానికి కూడా పడుతుందని దేవినేని ఉమ హెచ్చరించారు. మాజీ మంత్రి కొడాలి నానిపై టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుడివాడ గుట్కా, సన్నబియ్యం సన్నాసి నాని గతంలో చంద్రబాబు బూట్లు నాకాడని అన్నారు. రాజకీయ అవకాశాలిచ్చిన నాయకుడి కుటుంబాన్నే ఇప్పుడు ఈ దరిద్రుడు నోటికొచ్చినట్లు తిడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. వీడు చంద్రబాబు ఇంట్లోని మహిళలు భువనేశ్వరి, బ్రాహ్మణి గురించి కూడా నీచంగా మాట్లాడుతున్నాడని... వాడు పశువులా ప్రవర్తిస్తున్నాడని అన్నారు.

చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా టిడిపి నాయకులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమంలో దేవినేని ఉమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టిసీమ కట్టిన వ్యక్తి జైల్లో వుంటే నాశనం చేసినోడు మాత్రం గద్దెమీద ఉన్నాడన్నారు. అంటే మంచిపై చెడు గెలిచినట్లు కనిపిస్తోంది... చివరకు గెలిచేది మంచే అని దేవినేని ఉమ అన్నారు.

చంద్రబాబు అరెస్టుతో టిడిపి పార్టీ క్యాడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలన్న వైసీపీ కుట్ర చేసిందని ఉమ అన్నారు. లోకేష్ ను కూడా అరెస్ట్ చేయాలని చూస్తోందన్నారు. ఇలా అక్రమ అరెస్టులతో తెలివితక్కువ ప్రబుద్దులు ఎన్నికుట్రలు పన్నినా టిడిపిని ఏం చేయలేరని అన్నారు. ఈ దుర్మార్గ ముఖ్యమంత్రికి అధికారం, ధనబలం అన్నీ తోడవడంతో మరింత అరాచకాలకు పాల్పడుతున్నాడని దేవినేని ఉమ ఆందోళన వ్యక్తం చేసారు. సీఎం జగన్ కు ఓటమి భయం పట్టుకుందని ఆయన మాటలను బట్టి అర్థమవుతుందని అన్నారు. ఇటీవల పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశంలో



జగన్ ఫస్ట్ గేర్ లో వున్నామని... ఇలాగయితే వందమంది సిట్టింగ్ లను మార్చాల్సి వస్తుందని అన్నాడని గుర్తుచేసారు. ఈ మాటలతో ఆయన ఓటమిని ఒప్పుకున్నట్లేనని అన్నారు. తొండాట ఆడుతున్న జగన్ రాబోయే ఎన్నికల్లో ఓడిపోక తప్పదని అన్నారు.

గతంలో చంద్రబాబు ఇంటిపైకే దాడికి వెళ్లి తిరిగి ఆయనపైనే 307, ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారని... ఈ కేసులోనూ బెయిల్ రద్దుకు సైకో జగన్ సుప్రీంకోర్టుకు వెళ్లారని అన్నారు. ఇలా చంద్రబాబును అనేక కేసుల్లో ఇరికించి ఎక్కువకాలం జైల్లో వుంచి జగన్ రాక్షసానందం పొందతున్నాడని అన్నారు. కోడికత్తితో పొడిపించుకుని జగన్ సానుభూతితో ముఖ్యమంత్రి అయ్యాడు... పొడిపించిన బొత్స మంత్రి అయ్యాడని అన్నారు. ఇలా అనేక కుట్రలతో అధికారంలోకి వచ్చిన జగన్ పాలనను గాలికొదిలి ప్రతిపక్షాలపై కక్షసాధింపే పనిగా పెట్టుకున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమ ఆరోపించారు.

## మా స్నేహం మీద ఒట్టు... చంద్రబాబు తప్పు చేయరు

**- చంద్రగిరిలో రిలే నిరాహార దీక్షలు**

చంద్రగిరి : టీడీపీ అధినేత చంద్రబాబును స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్ట్ చేయడాన్ని ఆయన స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి పాల్పడే వ్యక్తి కాదని, ఆయన ఎలాంటివాడో తమకు తెలుసని స్నేహితులు స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో చంద్రబాబు చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు. మా స్నేహంపై ఒట్టు... చంద్రబాబు తప్పు చేయరు అంటూ నినదించారు. ప్లకార్డులతో తమ మిత్రుడికి సంఘీభావం ప్రకటించారు. నీచ రాజకీయాలకు చంద్రబాబు ఎప్పుడూ దూరమేనని, ఆయనకు కుట్రలు, కుతంత్రాలు తెలియవని వారు పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తేనే ఫలితం ఉంటుందని నమ్మే వ్యక్తి చంద్రబాబు అని, సీఎం జగన్ కక్ష సాధింపు వల్లే ఆయన జైలుపాలయ్యారని స్నేహితులు వ్యాఖ్యానించారు



# చంద్రబాబు అరెస్టుపై బీసీ లోకమంతా ఆగ్రహం

- కచ్చితంగా బీసీలే జగన్‌ను ఇంటికి పంపుతారు
- బాబుతోనే నేను కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు అరెస్టుపై అందరికంటే ఎక్కువగా బీసీలు తీవ్రంగా స్పందిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలని, బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న రిలే దీక్షల్లో ఇవాళ వాల్మీకులు పాల్గొన్నారు. ప్రభుత్వ తీరుపై వాల్మీకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొని వాల్మీకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా ఆయనను జైలు పాలు చేశారన్నారు. అక్కడ కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ ఇంటి నుంచి అడుగు బయట పెట్టని భువనేశ్వరి గారిని కూడా రోడ్డెక్కేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కుటుంబం చేస్తున్న వ్యాపారాలు చూస్తే ఆయనకు 300 కోట్ల రూపాయల అవినీతి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుపై కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వారు కూడా అరెస్ట్ అయి జైలుకు వెళితే ఇళ్లలో వారి పరిస్థితి ఏంటో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు.

అన్ని వర్గాల పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచన చేయడం తప్పా అని ఆమె నిలదీశారు. చంద్రబాబును అరెస్టు చేసి తాత్కాలికంగా ఇబ్బంది పెట్టవచ్చు కానీ అంతిమంగా ఆయన నిజాయితీగా బయటికి వస్తారన్నారు. అరోజు వైసీపీకి కనీసం ఏ నియోజకవర్గంలో కూడా డిపాజిట్లు రావని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు వాల్మీకుల కోసం టీడీపీ హయాంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మొదటినుంచి చంద్రబాబు చెప్తున్నారు అని ఎందుకు అనుగుణంగా అసెంబ్లీలో ఆమోదం కూడా తెలిపారని గుర్తు చేశారు. వాల్మీకులకు చేపలు పట్టేందుకు పథకాలు తీసుకొచ్చి ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఇలా అన్ని వర్గాలకు న్యాయం చేసిన చంద్రబాబును అరెస్టు చేయడంపై వాల్మీకులు కూడా ఆగ్రహంగా ఉన్నారన్నారు. కచ్చితంగా ఈ జిల్లాలో వాల్మీకులంతా వైసిపి నాయకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో ధూళిపాళ్ళ సైకిల్ యాత్ర



పొన్నూరు (చైతన్యరథం): బాబు షూరిటీ - భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నుండి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సైకిల్ యాత్ర ప్రారంభించారు. పొన్నూరు మండలంలోని మామిళ్ళపల్లి, వెల్లలూరు, మునిపల్లె, పచ్చల తాడిపర్రు గ్రామాలలో కొనసాగింది. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ .. వైకాపా అరాచక పాలన అంతమొందించడానికి ప్రజలందరూ సంసిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్ ఖాన్, ఫిరోజ్ ఖాన్, సోంబాబు, తానికొండ లక్ష్మి నారాయణ, బెనర్జీ, మొవ్వ వెంకట కృష్ణ, మామిళ్ళపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ చిలంకూరి వెంకటేశ్వరరావు, వెల్లలూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గనిపిశెట్టి రామకృష్ణ, మునిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు పూర్ణ, పచ్చలతాడి పర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు యలవర్తి శేషగిరిరావు మరియు నాయకులు కాళీ, వేణు, నిమ్మగడ్డ ధర్మారావు, తోటకూర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని చెత్త కేసులో చంద్రబాబును ఇరికించారు

- బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో పెనమలూరులో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష
- సంఘీభావం తెలియజేసిన తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర



పెనమలూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పెనమలూరు నియోజకవర్గంలోని బోడే ప్రసాద్ కార్యాలయం వద్ద టీడీపీ కార్యకర్తలతో కలిసి బోడే ప్రసాద్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు తెలుగుమహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర తన మద్దతు తెలియజేశారు. స్థానిక జనసైనికులు సైతం బోడే నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ... సాక్షాలు, అధారాలు లేని ఒక చెత్త కేసు పెట్టి చంద్రబాబుని ఇరికించే ప్రయత్నం జగన్‌రెడ్డి చేస్తున్నాడని అన్నారు. చంద్రబాబుకి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తుందని, జగన్‌రెడ్డి సొంత పార్టీ నేతలే ఈ చర్యతో తలలు పట్టుకుని ఇబ్బందులు పడుతున్నారన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని, చంద్రబాబు నిర్వహించే బహిరంగ సభలు, రోడ్ షోలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని, ఇది చూసిన జగన్ రెడ్డి భయపడి అక్రమ కేసులో ఇరికించి చంద్రబాబును జైలుకు పంపించారని అన్నారు.

ఆధారాలు లేకుండా లోకేష్‌ను సైతం జైల్లో పెట్టాలని జగన్ ప్రభుత్వం ప్రయత్ని స్తోం దని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. తన అవినీతి, అక్రమా లు, వివేకా హత్య కేసు, విచ్చలవిడి దోపిడి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్... ప్రతిపక్షాలపై కక్ష కట్టారని అన్నారు.

# చంద్రబాబుపై కక్షతోనే అరెస్టు

- స్కిల్ ప్రాజెక్టులో రూపాయి అవినీతి నిరూపించలేదు
- జగన్ నియంతృత్వాన్ని కృష్ణలో కలుపుతామంటూ వర్ల కుమార్ రాజా జలదీక్ష

పామర్రు (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో రూపాయి కూడా అవినీతి జరిగినట్లు నిరూపించలేదు. రాష్ట్రంలో ఏర్పాటైన ప్రాజెక్టుల్ని పరిశీలించనివ్వరు. అయినా ఏదో జరిగిపోయింది అంటూ చిలవలు పలువలు చేస్తూ ఆరోపణలతో కాలం నెట్టుకురావడం జగన్ రెడ్డికే చెల్లిందని పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పామర్రు కృష్ణా నదిలో దిగి జలదీక్ష చేపట్టారు. దాదాపు 30 సంవత్సరాలుగా చంద్రబాబుపై ఆరోపణలు చేయడం తప్ప ఎక్కడా ఎప్పుడూ రూపాయి అవినీతి చేశారని నిరూపించలేకపోయారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అవినీతి చేశారంటూ గత నాలుగున్నర సంవత్స రాలుగా ఆరోపణలు చేస్తున్న జగన్ రెడ్డి అధికారంలో ఉండి కూడా రూపాయి అవినీతిని నిరూపించలేక పోయారు. నీతిగా బతికే వారిపై నిందలేయడం తప్ప జగన్ రెడ్డికి చేతనైంది ఏమీ లేదని తాజా ఘటనతో బయటపడింది. కుళ్లు, కుట్రలు, కుతంత్రాలతో అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. త్వరలోనే యువగళం పాదయాత్ర ప్రారంభం కాబోతోంది. యువగళంతో జగన్ రెడ్డి అరాచక పాలనను అంతం చేయడం తథ్యం అన్నారు. జలదీక్షలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. తప్పుడు కేసులు పెట్టి ప్రజల్ని వేధించే తప్పుడు పాలకుల్ని ఆ దైవమే చూసుకుంటుంది. ఇదే కృష్ణా నదిలో అడుగుకో మడుగు తవ్వి ఇసుక దోచేస్తున్నాడు. మట్టిని మింగేస్తున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డి.. లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం. జగన్ రెడ్డి అరాచకాలు, అకృత్యాలను అణగదొక్కి ఇదే కృష్ణమ్మలో కలిపేస్తామని గురుమూర్తి శపథం చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం అంజిరెడ్డి, అప్పారావు ,సుబ్బయ్య,ఆకునూరు సర్పంచ్ వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మం తప్పని రామునికి అర్యణ్య వాసం అవినీతి చేయని చంద్రబాబుకు జైలు వాసం : బికె. పార్థసారథి



కళ్యాణదుర్గం (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు అధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై చేపట్టిన నిరాహారదీక్షకు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ బికె.పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ నిరాహార దీక్షలో పార్థసారథి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేసిన విధానం ఏమాత్రం సమంజసంగా లేదని ఉద్దేశపూర్వకంగా కక్ష పూరితంగా అన్యాయంగా దౌర్జన్యంగా అక్రమ అరెస్టు చేయడం జరిగిందని ప్రజలకు తెలియ జేయడం జరిగిందన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి నిబంధనలు పాటించవలసి ఉంది అయినప్పటికీ ఏ ఒక్క నిబంధనలు పాటించకుండా ఒక సామాన్య పౌరుల అరెస్టు చేసిన విధానం సామాన్యుల సైతం నివ్వెరపోయే పరిస్థితి ఏర్పడిందని తెలియజేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కుల కోసం ఒక ప్రతిపక్ష నాయకుడిగా అనునిత్యం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజల్లో ఉండి చైతన్యం చేస్తూ ఉన్న కారణంగా ప్రజలు చంద్రబాబుకి బ్రహ్మ రథం పడుతు న్నారని ఆయన సభలకు కనివిని ఎరగని రీతిలో లక్షలాదిగా వేలాదిగా జనం తరలి రావడం చూసి చంద్రబాబుని ప్రజల్లో ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదని కక్షగట్టి ఎలాగైనా జైల్లో పెట్టాలని ఉద్దేశపూర్వకంగా ఎటువంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్మెంట్ పేరుతో అక్రమ అరెస్ట్ చేయడం నిర్బంధించడం చాలా బాధాకరమన్నారు.

చంద్రబాబు కడిగిన ముత్యముల నిర్దోషిగా బయటకు రావడం తథ్యం 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం ఇప్పటికే ప్రజలందరూ కూడా ఈ సైకో పాలను ఎండగడుతూ రేపు రాబోయే రోజుల్లో ఎలాగైనా ఈ ప్రభుత్వాన్ని దించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు తేవాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారు ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తుకుదుర్చుకోవడం ఈ సైకోని ఎలాగైనా గద్దె దించాలని ఉద్దేశంతో ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో పొత్తు పెట్టుకోవడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంయుక్తంగా రేపు అధికారులోకి రావడం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు .

# జగన్ అరాచకం పరాకాష్టకు చేరింది

**- వచ్చే ఎన్నికల్లో వైకాపా కనుమరుగు కావడం తథ్యం**
**- ఎమ్మెల్యే గద్దె రామమోహన్**




**విజయవాడ (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ కూడా రాష్ట్రాభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల మంచికోసం ఆలోచనలు చేస్తూ అనేక రకాల సంస్కరణలు ప్రవేశపెట్టిన మహానాయకుడు అని, ముఖ్యమంత్రి జగన్ అరాచకం పరాకాష్టకు చేరి అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అరెస్ట్ చేయించారని దీంతో వచ్చే ఎన్నికల్లో వైకాపా కనుమరుగు కావడం తథ్యమని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు.

గురువారం ఉదయం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ 8వ డివిజన్ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ వాకర్స్తో సిద్దార్థ స్కూల్ వద్ద ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకర్స్, మహిళలు వచ్చి చంద్రబాబు అరెస్టు ఖండిస్తూ సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. అభివృద్ధి కాముకుడు, విజనరీ నాయకుడైన చంద్రబాబుపై జగన్ రెడ్డి కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్ట్ పై కేసుపెట్టి రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు రూపాయి అవినీతి కూడా నిరూపించలేకపోయారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు 42 స్కిల్ డవలెప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసారని, వాటిల్లో ఒక్కదాంట్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించలేదని, కాని అవినీతి మాత్రం జరిగిందని పచ్చి అబద్దాలు మాత్రం చెబుతున్నారన్నారు. మూడు లక్షల మంది యువత వరకు శిక్షణ పొంది, 80 వేల మంది వరకు ఉద్యోగాలు పొంది, లక్షల రూపాయల వేతనాలు కూడా తీసుకుంటున్నారని, స్వయంగా శిక్షణ పొందినవారే బయటకువచ్చి చెప్పినా వైకాపా వారికి సిగ్గురావడం లేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై కక్షతో అమరావతిని, పోలవరం ప్రాజెక్టును ఏవిధంగా నాశనం చేశారో అలాగే చంద్రబాబుపై కక్షతో స్కిల్ ప్రాజెక్టు కూడా జగన్ కిల్ చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి పెడుతున్న అక్రమ కేసులపై ప్రజల్లో చైతన్యం మొదలైందని, రానున్న ఎన్నికల్లో జగన్ను గద్దె దించి బుద్ధిచెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

వాకర్స్ సీతామహాలక్ష్మి, శేషయ్య, రజనీలు మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం మాయమైందని, కేవలం డిక్టేటర్ షిప్ చెప్పినట్లే వినాలనేలా పాలన సాగుతోందని, ప్రశ్నిస్తే జైళ్లలో పెడుతున్నారన్నారు. ప్రజలంతా దేశం, రాష్ట్రం కోసం ఐకమత్యంగా ఉండి పోరాడాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యం నేలరాలిపోతుందన్నారు. పాలకులు న్యాయానికే శిక్షలు వేసి చంద్రబాబును ఇబ్బందులు పెడుతున్నారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అవినీతి చేయాలనుకుంటే ఎంతో చేసేవారని కాని ఆయన రాష్ట్ర భవిష్యత్తుకోసం పనిచేశారన్నారు.

వాకర్స్ బాలకృష్ణ, ఛాయా, జ్యోతి, ప్రసన్నలు మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసి పనిచేసిన వ్యక్తిని జైలుకు పంపారంటే కన్నీరు వస్తుందన్నారు. చంద్రబాబు ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక వ్యవస్థ అని ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మహనీయుడని, ఆయన అరెస్టు ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, ఆయన మనోధైర్యంతో ఉండి మళ్ళీ బయటకు వచ్చి రాష్ట్రానికి సేవలు అందించాలని, దానికి రాష్ట్ర ప్రజలంతా అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అన్నే సాంబశివరావు, కె. హనుమంతరావు, పి.సురేష్ బాబు, ఎ. నాగేశ్వరరావు, కె. మురళీ కృష్ణ, ఎం.అంజనేయులు, శేషయ్య, ఆషా, మల్లిక, సాయిదత్ పెద్దఎత్తున వాకర్స్ పాల్గొన్నారు.

## వీరకేతమ్మ దేవస్థానంలో యాగం నిర్వహించిన తిప్పేస్వామి

**మడకశిర (చైతన్యరథం):** నారా చంద్రబాబు నాయుడుకి అక్రమ అరెస్ట్, రిమాండ్ నుంచి విముక్తి కలగాలని, మడకశిర నియోజకవర్గం, మండలం, కల్లుమర్రి గ్రామం సమీపంలోని వెలసిన వీరకేతమ్మ అమ్మవారి దేవస్థానంలో, స్థానిక మడకశిర నియోజక వర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో "కారాగార బంధ విముక్త యాగం" నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ యాగం మహిళలతో రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మన నాయకుడు కడిగిన ఆణిముత్యం లాగా బయటకు వస్తాడని తెలిపారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అదేవిధంగా మేము సైతం బాబు కోసం సిగ్నేచర్ బోర్డులు సంతకం చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత, మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి గారు రాష్ట్ర డిఎన్టియుసి కార్యదర్శి గురుమూర్తి మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ మద్దనకుంటప్ప దాసిరెడ్డి పట్టణ అధ్యక్షుడు మనోహర్ రామగిరి కన్వీనర్ సుధాకర్ వెంకటేష్ మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు కళ్ళు మరి సర్పంచ్ నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ కన్నా నాగరాజు,సర్పంచ్ రామాంజనేయులు, తెలుగు యువత యువత అధ్యక్షుడు మారుతీ రెడ్డి,తెలుగుదేశం సీనియర్ నాయకులు అనుబంధం సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లోనే చంద్రబాబు : దేగల ప్రభాకర్

**- జగనపై ప్రజాగ్రహం... పతనం తప్పదు**



**గుంటూరు (చైతన్యరథం):** తమ అధినాయకులు, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారని, ఆయనున్న అక్రమ కేసుల్లో ఇరికించినా సహనం వహిస్తూ దర్యాప్తునకు సహకరిస్తున్న తీరుతో ఆయన పట్ల అందరిలో ఇంకా గౌరవం, అభిమానం పెరిగాయని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. గుంటూరు తూర్పు పశ్చిమ నియోజకవర్గాలలో నిర్వహించిన బాబుతో నేను నిరసన కార్యక్రమాలలో ప్రభాకర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు పై పెట్టినవి అక్రమ కేసులు కనుకే ఆయనకు మద్దతుగా రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో కూడా సంఘీభావం తెలుపుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితం, 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో ఎటువంటి అవినీతికి పాల్పడని చంద్రబాబును జైల్లో పెట్టి కుతంత్రాలు చేసి వచ్చే ఎన్నికల్లో గెలుద్దామనే ఆలోచనలో జగన్ ఉన్నాడని మండిపడ్డారు.

శాడిస్టు ఆనందం పొందుతున్న జగన్ నిర్ణయాలు, అతని పాలనా తీరును ప్రజలు గమనిస్తున్నారని, అతనికి రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పతనం తప్పదన్నారు.వ్యవస్థలను జగన్ నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం పట్ల అవగాహన లేని వ్యక్తి జగన్ అని విరుచుకుపడ్డారు.ఎన్నికల్లో ప్రత్యక్షంగా ఎదుర్కొనే సత్తా లేకనే జగన్ రెడ్డి తప్పుడు కేసులతో దొంగాట ఆడుతున్నాడని ధ్వజమెత్తారు.చంద్రబాబును లేని స్కాం లో తప్పుడు కేసులు పెట్టిన జగన్ రెడ్డి త్వరలోనే మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు.చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు టిడిపి శ్రేణుల పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.



**మరిడి మాంబా అమ్మవారి కృపతో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. జీ. భీమవరం శ్రీ మరిడి మాంబా అమ్మవారినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, కశింకోట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.**

## బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మౌన ప్రదర్శన




**- టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో మూతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన**
**- పల్నాడు మాజీ ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు**

**వినుకొండ (చైతన్యరథం) :** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం వినుకొండ పట్టణంలో టిడిపి శ్రేణులు మౌన ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో మూతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన స్థానిక టిడిపి కార్యాలయం నుండి నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి టిడిపి శ్రేణులు క్రమశిక్షణగా మౌన ప్రదర్శన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల్లో కొనసాగించారు. స్థానిక శివయ్య స్తూపం మీదుగా నరసరావుపేట రోడ్డులోని అరుణ థియేటర్ వద్ద గత 16 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జీవి అంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ విధ్వంసకర వాతావరణం సృష్టించిన సైకో జగన్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నాడని, పోయేకాలం దాపురించి ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా, అప్ర ప్రజాస్వామికంగా అరెస్టు చేశారని దేశంలోని ప్రముఖులతో పాటు, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రజలు ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారని వివరించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి, లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రశ్నించిన ప్రతిపక్షాలని అక్రమంగా జైల్లో పెట్టి అధికారాన్ని చేజిక్కించుకోవాలని కోవటం సైకో జగన్ రెడ్డి అవివేకమని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం రాజకీయ కక్ష సాధింపేనని అన్నారు. చంద్రబాబు నాయుడుకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పుడు కేసులు అరెస్టులు చంద్రబాబును,టీడీపీ శ్రేణులను భయపెట్టలేరని వైసీపీ అరాచక విధానాలను ఎదుర్కొని రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి అండగా నిలిచి పోరాటం చేస్తారని అన్నారు. సిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం నియంతృత్వ, దుర్మార్గపు, అవకా శవాద, కుట్రపూరితమైన పద్ధతులకు పాల్పడుతున్నారని అనడానికి ప్రతిపక్ష నేత అక్రమ అరెస్టే పరాకాష్టగా మారిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కిన మూడవ రోజే ప్రజా వేదిక కూల్చివేత, అమరావతి రాజధానిపై అక్కసు, ప్రశ్నించిన ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలపై అక్రమ కేసులు, అరెస్టులు, గృహనిర్బంధాలు ప్రజా వ్యతిరేక పాలన ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని అంత మొందించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసిపి అవినీతి అరాచకాలను చంద్రబాబు ప్రశ్నిస్తున్నారనే భయంతో తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం దుర్మార్గం అన్నారు.

## నెల్లూరులో అక్టోబర్ 2న

# 'గాంధీకి చెబుదాం' పేరుతో భారీ నిరసన ర్యాలీ

- టీడీపీ, జనసేన, సీపీఐ, బీజేపీ ఉమ్మడి కార్యచరణ
- ప్రజా పరిరక్షణ కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని తీర్మానం

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాస్వామ్యం జగన్ బూట్ల కింద నలిగిపోతోందని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతిని పురస్కరించుకుని... చంద్రబాబుపై చేస్తున్న కుట్రలను గాంధీకి చెబుదాం పేరుతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సైకోపాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని సోమిరెడ్డి కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ తరువాత నెల్లూరు జిల్లాలో.. తెలుగుదేశంపార్టీ నాయకులు బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అదే విధంగా గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సాయంత్రం బీజేపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కలిసి పోరాట కార్యచరణను రూపొందిస్తున్నారు. గాంధీకి చెబుదాం పేరుతో భారీ ర్యాలీని అక్టోబర్ 2వ తేదీన నిర్వహించేందుకు పిలుపునిచ్చారు.



నెల్లూరు జిల్లా టీడీపీ నాయకులు.. జనసేన, సీపీఐ, బీజేపీతో కలిసి ముందుకు సాగేందుకు ఇప్పటికే ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగా మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జులు ముందుకు కదిలారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ భారీ ర్యాలీ.. బాబు కోసం మేము సైతం అంటూ నినాదాలు ప్రజా పరిరక్షణ కోసం, సైకో పాలన నుంచి ప్రజలను విముక్తి కలిగించేందుకు కలిసికట్టుగా పోరాటం చేస్తామని టీడీపీ నాయకులు చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగకకుండా వైసీపీ చేయాలనుకుటుందని మండిపడ్డారు. చంద్రబాబు బయట ఉంటే తాము అధికారంలోకి రాలేము అన్న ఆలోచనలతో అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఇంత దారుణమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలను అంతం చేయాలని జగన్ నిర్ణయించుకున్నారని.. చంద్రబాబు కుటుంబాన్ని అణిచివేయాలని అనుకుంటున్నారని విమర్శించారు. లోకేశ్, బ్రాహ్మణి, భువనేశ్వరి, బాలకృష్ణపై సైతం కేసు పెట్టేందుకు యత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను లేకుండా చేసేందుకు వైసీపీ ప్రభుత్వం చూస్తోందని అన్నారు.

వైసీపీ పాలనకు వ్యతిరేకంగా అంతా కలిసి పోరాటం చేసేందుకు ముందుకు కదులుతున్నామని తెలిపారు. వైసీపీ అక్రమ పాలనపై సీపీఐతో కలిసి పోరాడతామని ఆనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాళ్లపాళ్లక అనురాధ, జెన్ని రమణయ్య, రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో 15 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

- 15వ రోజు నియోజకవర్గ ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు
- సంఘీభావం తెలిపిన రాష్ట్ర కృష్ణబలిజ నాయకులు

మంగళగిరి (చైతన్యరథం) : మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో గురువారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య కూర్చున్న వారికి పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును త్వరగా విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్ర కృష్ణబలిజ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిస్వార్థమైన పాలన అందించారని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప నాయకుడు అన్నారు.

అలాంటి నాయకుడిని తప్పు లేపోయినా అక్రమ కేసులో కుట్ర పూరితంగా ఇరికించడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనే అక్కసుతోనే ముఖ్యమంత్రి జగన మోహనరెడ్డి అక్రమ కేసులు బనాయిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికార పక్షం ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబును ఏమీ చేయలేరని, కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అంతవరకు అధికారపక్షం ఎన్ని ఇబ్బందులు సృష్టించినా చంద్రబాబుకు అండగా ఉండి పోరాడుతూనే ఉంటామన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని, ఎక్కడ చూసినా అవినీతి తీవ్రస్థాయిలో ఉందని చెప్పారు. చిన్న అధారం



కూడా చూపకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సీఎం జగన్ అబద్దాన్ని పదే పదే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బాబాయ్ హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్‌రెడ్డిని ఒక గంట కూడా అరెస్టు చేయనీయ కుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తోంది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

చంద్రబాబు అరెస్టును చూసి వైఎస్ ఆత్మ కూడా క్షోభిస్తుందన్నారు. నియోజకవర్గ ఎస్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారని, వాటిని నిరూపించలేక మరికొన్ని కొత్త కేసులు పెడుతున్నారని ఇలా చట్టాన్ని, ప్రజలను ఎంతోకాలం మభ్యపెట్టలేరని అన్నారు. అవినీతిపరులు దర్జాగా బయట తిరుగుతుంటే నీతి మంతులు జైలులో ఉన్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీనవర్గాలకు రక్షణ లేదన్నారు. ఈ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని రాజ్యమేలు తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు.

## చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని ప్రజలు నమ్ముతున్నారు

- అన్యాయంగా ఇరికించి జగన్ అండ్ కో శునకానందం పొందుతుంది
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని, ఈ విషయం ప్రజలు సైతం నమ్ముతున్నారని ఎలాంటి అధారాలు లేని కేసులో చంద్రబాబును ఇరికించి జగన్ అండ్ కో శునకానందం పొందుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకే నాడు చంద్రబాబు ప్రభుత్వం సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నాడు శిక్షణ తీసుకున్న విద్యార్థులు నేడు ఈ పోటీ ప్రపంచంలో అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పించడమేనా? చంద్రబాబు చేసిన తప్పు అని ప్రశ్నించారు. అధారాలు లేని కేసులు 20 రోజులకు పైగా చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించడం దుర్మార్గమన్నారు. వేయని, లేని రింగ్ రోడ్డులో అవినీతి జరిగిందని నారా లోకేష్ పై ప్రభుత్వం కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు భూమిపై లేని రింగ్‌రోడ్డుకు ఎలైన్‌మెంట్ మార్చారని నారా లోకేష్‌పై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని.... ఏపీ రాజధానిని అమరావతి నుంచి విశాఖకు మార్చుతానని చెబుతున్న జగన్ ప్రభుత్వంపై ఎన్ని కేసులు పెట్టాలని పాతర్ల రమేష్ ప్రశ్నించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, వ్యవస్థలను ధ్వంసం చేస్తూ... రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. జగన్ అండ్ కో రాష్ట్రంలో సృష్టిస్తున్న అరాచాకం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు, నారా లోకేష్ లపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. 2024 ఎన్నికల్లో తాను ఓడిపోతానని తెలిసే జగన్ ఇలాంటి నీచానికి ఓడిగట్టారని, ఎన్ని ఇబ్బందులు కల్పించిన 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తప్పుడు కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. చంద్రబాబుకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ప్రాణహాని ఉందని జెడ్ ప్లస్ క్యాటగిరి రక్షణలో ఉన్న మాజీ ముఖ్యమంత్రికి కనీస సౌకర్యాలు కల్పించడం బాధాకరమన్నారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని పాతర్ల రమేష్ హెచ్చరించారు.

## ఓ అంబేద్కర్ మహాశయా ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగాన్ని కాపాడు

- రిలే నిరాహారదీక్షలో రాజ్యాంగ ప్రతులతో వినూత్న నిరసన తెలిపిన బండారు సత్యానందరావు...

రావులపాలెం (చైతన్యరథం): ఓ అంబేద్కర్ మహాశయా నీవు రాసిన రాజ్యాంగం అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు కావడంలేదని, జగన్ ప్రభుత్వంలో కక్ష సాధింపు రాజ్యం ఏలుబడిలో వుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలో జరుగుతున్న 16వ రోజు రిలే నిరాహారదీక్షలో క్లస్టర్4 గ్రామాల నాయకులు, నియోజకవర్గంలోని ఆలమూరు, కొత్తపేట మండల న్యాయవాదులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని



కాపాడమని రాజ్యాంగ ప్రతులతో సత్యానందరావు అధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ పాలనలో రాజ్యాంగం అమలు కావడం లేదని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ వున్న మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడిని అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి అరెస్టు చేయడం రాజ్యాంగ ఉల్లంఘనేనని అన్నారు. నిరాధార ఆరోపణలతో అక్రమ అరెస్టు చేసి జైలుకి పంపిన చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రతులతో న్యాయవాదులు, మిగిలిన వారు మోకాళ్ళపై కూర్చొని వినూత్న నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్లస్టర్4 గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలమూరు, కొత్తపేట మండల న్యాయవాదులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని అక్రమ కేసులతో వేదిస్తుండటాన్ని నిరసిస్తూ, వాల్మీకి బోయ నాయకులు తరపున ఒకరోజు ర్యాలీ, దీక్షలో..ముఖ్యఅతిథిగా మన రాయదుర్గం నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. వాల్మీకి బోయ నాయకుల సంఘం వారు నాయకులు, టీడీపీ నాయకులు ,లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రగులుతూనే ఉన్న శ్రేణుల ఆగ్రహ జ్వాలలు



విశాఖ సౌత్ నియోజకవర్గంలో చంద్రబాబుకు మద్దతుగా నేను సైతం అంటున్న ఓ చిన్నారి


పెనమలూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బోడే ప్రసాద్‌కు సంఘీభావం తెలియజేస్తున్న దేవినేని ఉమా


విశాఖలో గండి బాబ్జి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు



ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమర్రు పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కడపలోని ఓ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న టీడీపీ నేతలు


తిరువూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


కోడురులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు సంఘీభావం తెలుపుతున్న నేతలు


తెనాలి మండలం బుర్రిపాలెంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెలుగు మహిళలు


కమలాపురం నియోజకవర్గంలో పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


భీమవరంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు


శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ శ్రేణులు


ఆచంటలో దీక్ష చేపడుతున్న శ్రేణులు



పులివెందులలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆందోళన వ్యక్తం చేస్తున్న బీటెక్ రవి, తదితరులు


పెనుకొండలో అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న బి.కే పార్థసారథి తదితరులు


కడపలో టీడీపీ శ్రేణులకు మద్దతు పలుకుతున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్. మాధవీ రెడ్డి

# రగులుతూనే ఉన్న శ్రేణుల ఆగ్రహ జ్వాలలు




ఎమ్మిగనూరులో రోడ్డుపై కూర్చొని రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు


నర్సీపట్నం 24వ వార్డులో తెలుగు మహిళల నిరసన ర్యాలీ


నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టిన టీఎన్‌టీయూసీ నేతలు, పార్టీ కార్యకర్తలు


తాడికొండలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు


చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలని బాబుకు మద్దతుగా సంతకం చేస్తున్న ఓ చిన్నారి


కోవూరులో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


మదనపల్లెలో దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో కళ్లకు గంతులు కట్టుకుని నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణులు


ఇచ్ఛాపురంలో శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్


అనపర్తి నియోజకవర్గంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


ఉంగుటూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న గన్ని వీరాంజనేయులు


కోడుమూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు


నిడదవోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బూరుగుపల్లి శేషారావు


కొవ్వూరు నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


పెడనలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కాగిత కృష్ణ ప్రసాద్


తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రేణుల జలదీక్ష

చైతన్యరథం

# రగులుతూనే ఉన్న శ్రేణుల ఆగ్రహ జ్వాలలు



చిత్తూరు నగిరిలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గాలి భానుప్రకాష్



పూతలపట్టులో అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలుచోని నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగు మహిళల రిలే నిరాహార దీక్ష



పలమనేరులో తలకిందులుగా నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



రాయచోటిలో రమేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



చంద్రబాబుకు మద్దతుగా చిత్తూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నే కొత్తపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్న చిత్రం



జీడీ నెల్లూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



పత్తికొండలో కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న కే.ఈ శ్యామ్‌బాబు



చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ పాణ్యంలో గౌరుచరితా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు నివాళి



గిద్దలూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ముత్తుముల అశోక్ రెడ్డి



చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మచిలీపట్నంలో అర గుండుతో అర్ధనగ్న నిరసన చేపడుతున్న కార్యకర్తలు



శింగనమలలో వాస్తవ పత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు



చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ మచిలీపట్నంలో ప్రార్థనలు చేస్తున్న కొల్లు, దేవినేని ఉమా



రంపచోడవరంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న వంతల రాజేశ్వరీ

# రగులుతూనే ఉన్న శ్రేణుల ఆగ్రహ జ్వాలలు



జగ్గయ్యపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



నందిగామలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన తంగిరాల సౌమ్య




విశాఖలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్



ఆదోని టీడీపీ ఇన్‌ఛార్జ్ మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ధర్మవరంలో మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష




రావులపాలెంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



ఏలూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బడేటి చంటి



కళ్యాణదుర్గంలో ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు



చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ వినుకొండలో జీవీ ఆంజనేయులు నిరసన ర్యాలీ



రాయదుర్గంలో మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన ర్యాలీ



చంద్రబాబును విడుదల చేయాలని మాడుగులలో ఆందోళన చేపడుతున్న పీవీజీ కుమార్, పార్టీ కార్యకర్తలు



చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని కళ్యాణదుర్గంలో మాదినేని ఉమా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు




మార్కాపురంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



నంద్యాలలో టీడీపీ శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి




విజయవాడ తూర్పులో చంద్రబాబును విడుదల చేయాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న గద్దె అనురాధ

# రగులుతూనే ఉన్న శ్రేణుల ఆగ్రహ జ్వాలలు





శృంగవరపుకోటలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న కోళ్ల లలిత కుమారి



యర్రగొండపాలెంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు



పుట్టపర్తిలో మెడకు ఉరితాడు బిగించుకుని నిరసన తెలుపుతున్న పల్లె రఘునాథరెడ్డి తదితరులు



పిఠాపురంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఎస్.ఎస్.ఎస్ వర్మ



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో వరపుల సత్యప్రభ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల ఆందోళనకు సంఘీభావం తెలుపుతున్న నసీర్



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో శ్రేణులతో కలిసి దీక్ష చేపడుతున్న కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్



గోపాలపురంలో సిల్క్ డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలు ప్రజలకు వివరిస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు



తునిలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



గుడివాడ రూరల్ మండలంలో టీడీపీ యువనేతల నిరసన



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వాస్తవాలు తెలియజేస్తున్న టీడీపీ కార్యకర్తలు



యలమంచిలిలో కరపత్రాలు పంపిణీ



కశింకోట మండలంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన పీలా గోవింద్ సత్యనారాయణ



చంద్రబాబు అక్రమ అరెస్టుపై వాస్తవాలను ప్రజలకు కరపత్రాల రూపంలో తెలియజేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

# ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కన్నుమూత

## - స్వామినాథన్ మృతి పట్ల రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ:** భారతీయ హరిత విప్లవానికి జాతిపితగా కీర్తించబడే ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 98 ఏళ్లు. భారతీయ వ్యవసాయ రంగంలో ఆయన అనేక విప్లవాత్మక మార్పులను సృష్టించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ స్పందించారు. అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన అగ్రికల్చర్ సైంటిస్టు స్వామినాథన్ మృతి తనకు విషాదాన్ని మిగిల్చినట్లు రాష్ట్రపతి ముర్ము తెలిపారు. ఆహార భద్రత కోసం ఆయన అహర్నిశలు శ్రమించినట్లు ఆమె పేర్కొన్నారు. హరిత విప్లవానికి జాతిపితగా ఆయన్ను పిలవడంలో సందేహం లేదన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన ఎన్నో ఆవిష్కరణలు నమోదు చేశారని, దానికి గాను ఆయనకు పద్మ విభూషన్, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ లాంటి అవార్డులు దక్కినట్లు రాష్ట్రపతి తెలిపారు. ఆకలి లేని సమాజాన్ని ఆయన సృష్టించాలనుకున్నారని, భారతీయ వ్యవసాయ క్షేత్రంలో ఆయన చెరగనిముద్ర వేశారన్నారు. అత్యధిక స్థాయిలో దిగుబడిని ఇచ్చే అనేక వరి వంగడాలను ఆయన డెవలప్ చేశారు. తక్కువ ఆదాయం ఉన్న రైతులకు .. దిగుబడిని పెంచే అనేక పద్ధతులను ఆయన నేర్పారు.

స్వామినాథన్ మృతి తనను బాధకు గురిచేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన తన నివాళి అర్పించారు. చాలా కీలకమైన దశలో స్వామినాథన్ చేసిన కృషి వల్ల వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, దాని వల్ల దేశంలో ఆహార భద్రత ఏర్పడిందన్నారు. పరిశోధనా రంగంలో ఆయన చూపిన మార్గాన్ని అనేక మంది యువ శాస్త్రవేత్తలు ఫాలో అయినట్లు ప్రధాని తెలిపారు. స్వామినాథన్‌తో ఎన్నో గత స్మృతులు ఉన్నట్లు పేర్కొన్నారు. భారత దేశ ప్రగతి కోసం ఆయన తపించారన్నారు. ఆయన జీవితం, పనితనం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. స్వామినాథన్ కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. 1987లో స్వామినాథన్‌కు వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అవార్డు దక్కింది. ఆ తర్వాత ఆయన చెన్నైలో ఎంఎస్ స్వామినాథన్ రీసర్చ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. స్వామినాథన్ అనేక అంతర్జాతీయ



అవార్డులను గెలుచుకున్నారు. 1971లో ఆయన రామన్ మెగస్సేసే అవార్డును సొంతం చేసుకున్నారు. 1986లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డు ఆయన్ను వరించింది. స్వామినాథన్‌కు భార్య మీనాతో పాటు ముగ్గురు కుమార్తెలు సౌమ్యా స్వామినాథన్, మధురా స్వామినాథన్, నిత్యా స్వామినాథన్ ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థలో సౌమ్యా స్వామినాథన్.. చీఫ్ సైంటిస్టుగా ఉన్న విషయం తెలిసిందే.

## సోమనాథ ఆలయంలో ఇస్రో చీఫ్ పూజలు



**వీరావల్:** ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్.. ఇవాళ గుజరాత్‌లోని సోమనాథ ఆలయంలో పూజలు చేశారు. భవిష్యత్తులో ఇస్రో చేపట్ట బోయే ప్రాజెక్టుల కోసం సోమనా థీశ్వరుడి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయంలో ఆయన సోమేశ్వర మహా పూజ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన యజ్ఞంలో కూడా పాల్గొన్నారు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ తమ కల అని, జ్యోతిర్లింగ స్వరూపుడు సోమనాథీశ్వరుడి వల్లే ఆ మిషన్ సక్సెస్ అయినట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. తమ పనులు పూర్తి చేసుకునేందుకు శక్తి కావాలని, మూన్‌పై ల్యాండింగే కీలకమైన అంశమని, భవిష్యత్తులో చేపట్టబోయే మిషన్లకు శక్తి కావాలని దేవుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సోమనాథ ఆలయానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న భాల్కా తీర్థను కూడా ఆయన విజిట్ చేశారు. భాల్కా తీర్థ ప్రాంతంలోనే శ్రీకృష్ణ భగవానుడు తన తుదిశ్వాస విడిచినట్లు పురాణాలు చెబుతున్నాయి.

## మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తతలు..

**- రంగంలోకి శ్రీనగర్ పోలీస్**

**మణిపూర్:** రాష్ట్రంలో కుకి, మైతేయి తెగల మధ్య చెలరేగిన హింసాత్మక ఘర్షణ మరవక ముందే మరోసారి అలాంటి పరిస్థితులే ఏర్పడ్డాయి. 3 నెలల క్రితం ఇద్దరు స్టూడెంట్స్ ని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. వారి మృతదేహాల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఇంఫాల్‌తో పాటు చాలా ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. పరిస్థితులు చేయి దాటకముందే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం ఓ సీనియర్ పోలీస్ అధికారిని రంగంలోకి దింపింది. జమ్ముకశ్మీర్ లోని శ్రీనగం లో సీనియర్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ బల్వాల్‌ను మణిపూర్‌కి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. గురువారం ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. రాజస్థాన్ కు చెందిన ఆయన 2012 ఐపీఎస్ అధికారి. గతంలో మణి



పుర్ కేడర్ లో విధులు నిర్వహించారు. తరువాత జాతీయ దర్యాప్తు సంస్థకి ఎస్ పీగా పదోన్నతి పొందారు. పుల్వామా ఉగ్రదాడి కేసులో దర్యాప్తు జరిపిన బృందంలో బల్వాల్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఉద్రిక్తతలను చల్లార్చడంలో కీలకంగా వ్యవహరిస్తారనే నమ్మకంతోనే మణిపూర్ బదిలీ చేశారన్న చర్చ నడుస్తోంది.

## డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ రైతుల పోరుబాట

చండీఘడ్ : పంజాబ్ రైతులు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మళ్లీ పోరుబాట పట్టారు. మూడు రోజుల రైల్ రోకో ఆందోళనలో భాగంగా రైతులు రైల్ ట్రాక్‌లపైకి చేరి నిరసన తెలపడంతో ఫిరోజ్‌పూర్ డివిజన్‌లో 18 రైళ్లు నిలిచిపోయాయి. వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించడం, రుణ మాఫీ వంటి పలు డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేతృత్వంలో పలు రైతు సంఘాలు మూడు రోజుల పాటు రైల్ రోకోకు పిలుపు నిచ్చాయి.

రైల్ రోకో తొలి రోజులో మొత్తం 18 రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఫిరోజ్‌పూర్ డివిజన్‌కు చెందిన రైల్వే అధికారి వెల్లడించారు. దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను దారి మళ్లించామని అధికారులు తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

2021లో లఖింపూర్ ఖేరి ఘటనలో ప్రధాన నిందితుడు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని కుమారుడు ఆశిష్ మిశ్రాపై చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. పంజాబ్ రైతులకు అన్యాయం చేయాలని ఎవరైనా తలపెడితే పంజాబ్ రైతులకు హరియాణ రైతులు కూడా బాసటగా నిలుస్తారని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన శర్వన్ సింగ్ పంధేర్ వెల్లడించారు.



## సీబీఐ దర్యాప్తులో ఏం లభించకపోతే మోదీ రాజీనామా చేస్తారా..?

**- అరవింద్ కేజ్రీవాల్**



**ఢిల్లీ:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం రిపేర్ల కోసం కోట్ల రూపాయలు వృథా చేశారని బీజేపీ చేసిన ఆరోపణలతో సీబీఐ ప్రాథమిక విచారణ ప్రారంభించింది. ఈ విచారణపై కేజ్రీవాల్ తొలి సారి స్పందించారు. సీబీఐ దర్యాప్తులో ఎలాంటి అక్రమాలు, ఉల్లంఘనలు జరగలేదని తేలితే ప్రధాని తన పదవికి రాజీనామా చేస్తారా? అని కేజ్రీ ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థ విచారణను స్వాగతిస్తున్నట్లు కేజ్రీ చెప్పారు. తనపై విచారణ జరగడం ఇదే తొలిసారి కాదని, ఎన్ని బూటకపు విచారణలు చేపట్టినా తాను తలొగ్గబోనని స్పష్టం చేశారు.

ప్రధాని మోదీ విచారణ పేరుతో మభ్యపెడుతూ ఆందోళన చెందుతున్నారని.. ఢిల్లీ మద్యం కేసు నుంచి ఆ పార్టీ వైఖరి ఇలాగే ఉందని ఆక్షేపించారు. ఇప్పటి వరకు తనపై 33కి పైగా కేసులు నమోదు చేశారని 8 ఏళ్లుగా వారు ఏమీ కనుక్కోలేదని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం తన అధికార నివాస పునరుద్ధరణకు రూ.45 కోట్లు ఖర్చు చేసిందని బీజేపీ చేసిన ఆరోపణలపై సీబీఐ విచారణకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించిన మరుసటి రోజు కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. టెండర్ డాక్యుమెంట్లు, బిడ్లు, నిర్మాణ అనుమతులు తదితర వివరాలు సీబీఐ అధికారులు అడిగినట్లు సమాచారం.

ఈ చర్యలను ఆప్ ఖండించింది. తమ పార్టీని అంతమొందించేందుకే బీజేపీ అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఇలాంటి పనులు చేస్తోందని ఆరోపించింది.

## తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాదు.. కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు



**బెంగళూర్ :** కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత్‌కు తొలి ప్రధాని కాదని ఆయన అన్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ కాదు, మన తొలి ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని పాటిల్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పేర్కొన్నారు. బ్రిటిషర్లలో సుభాష్ చంద్రబోస్ భయం రేకెత్తించడంతోనే వారు భారత్‌ను విడిచిపెట్టి వెళ్లారని అన్నారు.

మనం నిరాహార దీక్షలతో స్వాతంత్ర్యం పొందలేదని, ఒక చెంపపై కొడితే మరో చెంపను చూపడం ద్వారా స్వాతంత్ర్యం సిద్ధించలేదు.. బ్రిటిష్ వారిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ భయం కలిగించడం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందని బాబాసాహెబ్ ఓ పుస్తకంలో రాశారని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటిషర్లు దేశం విడిచివెళ్లారని మాజీ కేంద్ర రైల్వే, టెక్స్‌టైల్స్ మంత్రి పాటిల్ వివరించారు.

దేశంలో కొన్ని ప్రాంతాల్లో స్వతంత్ర ప్రకటన చేసిన సమయంలో స్వతంత్ర భారత్‌కు తొలి ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని చెప్పారు. బసనగౌడ పాటిల్ గతంలోనూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో పాలక కాంగ్రెస్ ప్రభుత్వం ఆరేడు నెలల్లో కూలిపోతుందని ఆయన ఇటీవల జోస్యం చెప్పారు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమవుతుందని అన్నారు.

## ఎనిమిదో ఖండం జిలాండియా..

# కొత్త ఖండాన్ని కనుగొన్న పరిశోధకులు

**ఆక్లాండ్ :** భూ గోళంపై మొత్తం ఎన్ని ఖండాలు ఉన్నాయి? అని మిమ్మల్ని ఎవరైనా అడిగితే.. ఠక్కున ఏడు అని సమాధానమిస్తారు. అయితే ఇకపై ఎనిమిది అని సమాధానమివ్వాల్సి ఉంటుంది. సుమారు 375 ఏండ్ల తర్వాత పరిశోధకులు కొత్త ఖండాన్ని కనుగొన్నారు. 2017లోనే వెలుగులోకి వచ్చిన ఈ ఖండం ఉనికిని తాజాగా శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఆక్లాండ్‌లో ఉన్న న్యూజిలాండ్ క్రౌన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ జీఎన్ఎస్ సైన్స్ పరిశోధకులు ఈ మేరకు కొత్త ఖండం మ్యాప్‌ను విడుదల చేశారు. దీంతో ఇప్పటికే ఉనికిలో ఉన్న ఏడు ఖండాలకు తోడు కొత్తగా జిలాండియా వచ్చి చేరింది. దీంతో మొత్తం ఖండాల సంఖ్య ఎనిమిదికి చేరే ఆస్కారం ఉంది.



**గోండ్వానా నుంచి వేరుపడి**

అతి ప్రాచీన ఖండం గోండ్వానాలో భాగమైన జిలాండియా కాలక్రమేణా వేరుపడినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. ఈ ఖండం మొత్తం విస్తీర్ణం 4.9 మిలియన్ చదరపు కిలోమీటర్లు. విస్తీర్ణంలో ఇది మడగాస్కర్‌కు ఆరు రెట్లు ఉంటుంది. పసిఫిక్ మహా సముద్రంలో 2 కిలోమీటర్ల లోతులో ఉన్న ఈ ఖండం సుమారుగా 94 శాతం నీటిలోనే ఉంది. మిగతా ప్రాంతం చిన్నచిన్న దీవులతో న్యూజిలాండ్ మాదిరిగా ఉంది.

**రాళ్లు, అవక్షేప నమూనాలపై పరీక్షలు**

డచ్ సెయిలర్ అబెల్ టాస్మాన్ 1642లో మొదటిసారిగా జిలాండియా గురించి ప్రపంచానికి తెలియజేశారు. అయితే ఆయన సరైన ఆధారాలను సమర్పించలేకపోయారు. 375 ఏండ్ల తర్వాత జీఎన్ఎస్ పరిశోధకులు జిలాండియా ఉనికిని నిర్ధారించారు. అక్కడ లభ్యమైన రాళ్లు, అవక్షేప నమూనాలపై పరీక్షలు చేసి కొత్త విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అయితే ఈ ఖండం గోండ్వానా నుంచి ఎందుకు వేరుపడిందో శాస్త్రవేత్తలకు అంతుచిక్కలేదు.

## మాల్దీవుల ఎన్నికలు - ఇండియా, చైనా

**- ఇంత చిన్న దేశంలో పట్టు కోసం అంత పోటీ ఎందుకు?**



**మాల్దీవ్ :** సహజ సిద్ధమైన బీచ్‌లు, పగడపు దీవులు, వైవిధ్యమైన సముద్ర జీవులకు నెలవైన మాల్దీవుల్లో భౌగోళిక రాజకీయ వైరం చివరి దశకు చేరుకుంది. ఈ చిన్న ద్వీపదేశం విస్తీర్ణం 300 చదరపు కిలో మీటర్లు. దీని పరిధిలో దాదాపు 1200 పగడపు దీవులు న్నాయి. హిందూ మహాసముద్రం మధ్యలో ఉన్న మాల్దీవుల అధ్యక్ష పదవికి ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్ సోలిహ్, ప్రతిపక్ష అభ్యర్థి మహమ్మద్ ముయిజ్జు పోటీపడుతున్నారు. సెప్టెంబర్ 30న రెండో దశ ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో ఇండియా, చైనా మధ్య కూడా పోటీ నెలకొంది. తూర్పు, పశ్చిమ దేశాల నౌకామార్గంలో కీలకంగా ఉన్న ఈ దీవులపై వ్యూహాత్మక ఆధిపత్యం సాధించేందుకు రెండు దేశాలూ ప్రయత్నిస్తున్నాయి. మాల్దీవ్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడుతున్న ఇద్దరు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు దీవుల మధ్య విమానాలు, నౌకల్లో హడావిడిగా తిరుగుతున్నారు.

ఆసియాలో బలమైన రెండు శక్తులకు ఈ ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018లో అనూహ్య రీతిలో విజయం సాధించిన మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ (ఎండీపీ) అభ్యర్థి సోలిహ్ భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకున్నారు. సాంస్కృతికంగా, ఆర్థికంగా బలమైన సంబంధాలను ఏర్పరుచుకున్నారు. ప్రతిపక్ష ప్రోగ్రెసివ్ అలయెన్స్ కొయలిషన్‌కు చెందిన మహమ్మద్ ముయిజ్జు, చైనాతో సత్సంబంధాలపై అనుకూలంగా ఉన్నారు.

## కెనడా సాయుధ దళాల వెబ్‌సైట్‌ని హ్యాక్ చేసిన ఇండియన్ హ్యాకర్స్



**కెనడా :** తాజాగా కెనడా సాయుధ దళాల అధికారిక వెబ్ సైట్ ని హ్యాక్ చేశారు. ఇండియన్ సైబర్ ఫోర్స్ అనే హ్యాకర్ల బృందం ఈ పని చేసినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం సైట్ పని చేయడం ఆగిపోయింది. అనంతరం నేషనల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ మీడియా రిలేషన్స్ హెడ్ డేనియల్ లే బౌథిల్లియర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇండియన్ సైబర్ ఫోర్స్ ఎక్స్ అకౌంట్ లో కెనెడియన్ ఎయిర్ ఫోర్స్ వెబ్ సైట్ తీసేసినట్లు రాసుకొచ్చింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యోదాంతం తరువాత భారత్, కెనడాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇందుకు సంబంధించి ఎర్రర్ మెసేజ్ ని అది షేర్ చేసింది. కెనడాలో నౌకాదళం, ప్రత్యేక కమాండ్ గ్రూపులు, వైమానిక, అంతరిక్ష, సైనిక కార్యకలాపాలను కలిగి ఉన్న ప్రత్యేక దళాలు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాయి. కెనడియన్ సైబర్‌స్పేస్‌పై దాడి చేస్తామంటూ ఇండియన్ సైబర్ ఫోర్స్ సెప్టెంబర్ 21న కెనడాను బెదిరించింది. హర్దీప్ హత్యపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన సంచలన ఆరోపణలపై భారత్ భగ్గుమంది. అప్పుడి నుంచి అ దేశానికి సైబర్ హ్యాకింగ్ ముప్పు పొంచి ఉందని అంతా భావించారు. అనుకున్నట్లుగానే సాయుధ దళాల వెబ్ సైట్ హ్యాక్ కావడం వివాదాన్ని మరింత పెద్దదిగా చేసింది.

# రికార్డు సృష్టించిన అమెరికా ఎంబసీ..

**- ఈ ఏడాది 10 లక్షల వీసాలు జారీ**

**అమెరికా :** భారత్‌లోని అమెరికా ఎంబసీ ఓ కొత్త రికార్డును సృష్టించింది. ప్రస్తుత సంవత్సరంలోని అన్ని రకాల కలిపి మిలియన్ వీసాలను జారీ చేయాలనే తమ లక్ష్యాన్ని ఛేదించింది. అయితే ఈ ఏడాది ఇప్పటిదాక భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్య 10లక్షలు దాటిపోయింది. ఈ విషయాన్ని అమెరికా రాయబార కార్యాలయం తన అధికారిక సామాజిక మాధ్యమం వేదికగా తెలిపింది. Missionto1M పూర్తయ్యిందని.. ఇండియాలో ఈ ఏడాది వీసాల ప్రక్రియలో మేం పెట్టుకున్న 'మిలియన్ వీసాల జారీ' లక్ష్యాన్ని దాటేశామని తెలిపింది. అయితే, ఇక్కడితోనే మేం ఆగిపోమని.. అలాగే రాబోయే నెలల్లో కూడా మరింత వృద్ధిని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేసింది. అంతేకాదు అమెరికాలో పర్యటన చేసేందుకు మరింత మంది ఇండియన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొంది. ఈ మేరకు అమెరికా ఎంబసీ తమ పోస్ట్‌లో ఈ విధంగా రాసుకొచ్చింది. అంతేకాదు ఇందుకు సంబంధించిన దానికి కూడా ఓ వీడియోను జత చేసింది.

అయితే ఆ వీడియోలో భారత్‌కు అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి స్పందిస్తూ.. తమ దేశం సాధించిన ఈ రికార్డుపై ప్రశంసలు కురిపించారు. మా ద్వైపాక్షిక సంబంధాల్లో ముఖ్యమైనటువంటి దేశాల్లో ఇండియా ఒకటని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన బంధం తమదని పేర్కొన్నారు. అలాగే మా రెండు దేశాల మధ్య ఉన్నటువంటి భాగస్వామ్యం మరింత బలోపేతమైందంటూ వ్యాఖ్యానించారు. అయితే మా ఇరు దేశాల మధ్య ఉన్నటువంటి బంధాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు రామన్న రోజుల్లో మరింత మంది భారతీయులకు ఇంకా రికార్డు స్థాయిలో వీసాలను అందజేస్తామని గార్సెట్టి వెల్లడించారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే 2022 ఏడాది మొత్తంలో చూసుకుంటే జారీ చేసినువంటి వీసాలను మించి.. ఈ సంవత్సరం ఇప్పటికే ఎక్కువగా వీసాలు జారీ అయినట్లు యూఎస్ ఎంబసీ పేర్కొంది. అలాగే 2019వ సంవత్సరంతో పోల్చి చూసినట్లైతే ఇది సుమారు 20 శాతం ఎక్కువగా ఉందని చెప్పింది. అయితే ప్రస్తుతం అమెరికా ప్రపంచవ్యాప్తంగా జారీ చేసినటువంటి వీసాల్లో 10 శాతం వీసాలు ఇండియాకే దక్కాయి. ఇక స్టూడెంట్ వీసాల్లో 20 శాతం ఉంది. అలాగే హెచ్, ఎల్ కేటగిరీ ఉద్యోగ వీసాల్లో చూసుకున్నట్లైతే ఏకంగా 65శాతం ఇండియన్స్‌కే జారీ అయ్యాయి.




## చైనాకు షాకిచ్చిన తైవాన్: సొంతంగా జలాంతర్గామి తయారీ



**తైపీ :** తైవాన్‌ను ఆక్రమించుకోవాలని కలలు కంటూ బ్లూప్రింట్‌ను విడుదల చేసిన చైనాకు భారీషాక్ తగిలింది. తైవాన్ సొంతంగా తయారు చేసిన తొలి జలాంతర్గామిని అవిష్కరించింది. గురువారం పోర్టు సిటీ ఖోషింగ్‌లో ఈ జలాంతర్గామిని అధ్యక్షురాలు త్సాయ్ యింగ్ వెన్ ఆవిష్కరించారు. మరి కొన్నేళ్లలో చైనా ఆక్రమిస్తుందని అమెరికా హెచ్చరికలు జారీ చేసిన సమయంలో తైవాన్ సొంతంగా ఆయుధాలు నిర్మించడం గమనార్హం. ఈ సందర్భంగా తైవాన్ అధ్యక్షురాలు త్సాయి మాట్లాడుతూ "చరిత్ర ఈ రోజును ఎప్పటికీ గుర్తుంచుకొంటుంది.గతంలో సొంతంగా జలాంతర్గామి నిర్మించడం దాదాపు అసాధ్యం. కానీ, ఇప్పుడు దానిని సుసాధ్యం చేశాము" అని గర్వంగా ప్రకటించారు. దాదాపు 1.54 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ డీజిల్ ఎలక్ట్రిక్ జలాంతర్గామి ఆ దేశ నౌకాదళం చేతికి 2024నాటికి అందుతుంది. ఈ కొత్త సబ్‌మెరైన్‌కు హైకూ అని పేరుపెట్టారు. మరో జలాంతర్గామి నిర్మాణ దశలో ఉంది. కనీసం 10 జలాంతర్గాములను నౌకాదళానికి అందించాలన్నది తైవాన్ లక్ష్యంగా పెట్టుకొంది. గత వారం తైవాన్ సబ్‌మెరైన్ ప్రోగ్రామ్ అధిపతి అడ్మిరల్ హువాంగ్ సు కువాంగ్ మాట్లాడుతూ చైనా దాడి, నౌకాదళ బ్లాకేడ్‌ను అడ్డుకోవడమే తమ లక్ష్యమని వెల్లడించారు. చైనా చేపట్టే హఠాత్తు దాడిని తట్టుకొని నిలబడటం తైవాన్‌కు కీలకం. కనీసం అమెరికా, జపాన్ దళాలు అక్కడకు వచ్చే వరకైనా అది చైనాను ఆపగలగాలి. ఈ నేపథ్యంలో దాదాపు కొన్నేళ్ల నుంచి సొంతగా సబ్‌మెరైన్ తయారు చేసుకోవాలని చూస్తోంది. కానీ, త్సాయి యింగ్ వెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు వేగవంతమైంది. అమె ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేశారు. ఇప్పటికే తైవాన్ చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా యాంటీ సబ్‌మెరైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. చైనా వద్ద దాదాపు 60 సబ్‌మెరైన్లు ఉన్నాయి.

# పాక్ నుంచి పశ్చిమాసియా దేశాలకు యాచకుల వలస

**- అప్పుడు ఉగ్రవాదం ఇప్పుడు యాచకుల ఎగుమతి**

**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని ఎగుమతి చేస్తూ పొరుగు దేశాల్లో అలజడి రేపడంలో పాకిస్తాన్ పేరొందిన సంగతి తెలిసిందే. పాక్ కుయుక్తులకు భారత్ ఏ స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నదీ ప్రపంచం చూస్తూనే ఉంది. ఇక ఉగ్రవాదం, గాడిదల ఎగుమతులకు తోడు పాకిస్తాన్ ఇప్పుడు యాచకులనూ ఎగుమతి చేస్తోంది. బిగ్గర్లను దేశం దాటించడాన్ని మానుకోవాలని సౌదీ అరేబియా, ఇరాక్ వంటి దేశాలు పాకిస్తాన్‌ను అభ్యర్థించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

దీనికి తోడు మక్కా మసీదు ప్రాంగణంలో అరెస్టయ్యే జేబు దొంగల్లోఅత్యధికులు పాకిస్తానీలే. ద్రవ్యోల్బణం చుక్కలు చూస్తుండటంతో ఆహారం, ఇంధన ధరలు పైపైకి ఎగబాకుతుండటంతో పాకిస్తాన్‌లో పేదల పరిస్థితి దయనీయంగా మారింది. పాక్ నుంచి యాచకులు పశ్చిమాసియా దేశాల బాట పడుతున్నారు. యాత్రికుల పేరుతో తమ దేశాలకు వస్తున్న పాకిస్తానీలు అపై యాచకులుగా మారుతున్నారని, ఇరాక్, సౌదీ అరేబియా దౌత్యవేత్తలు పాకిస్తాన్‌కు నివేదించారు. ఇక ఓవర్సీస్ పాకిస్తానీస్ స్టాండింగ్ కమిటీ కూడా ఇటీవల ఈ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది.

పశ్చిమాసియా దేశాల్లో అదుపులోకి తీసుకున్న యాచకుల్లో 90 శాతం మంది పాకిస్తానీలే కావడం గమనార్హం. వీరంతా ప్రస్తుతం ఇరాక్, సౌదీ అరేబియా జైళ్లలో మగ్గుతున్నారని ఓవర్సీస్ పాకిస్తానీల సెక్రటరీ జీషన్ ఖాన్‌జదా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు కోటి మంది పాకిస్తానీలు వివిధ దేశాల్లో నివసిస్తుండగా వీరిలో గణనీయ సంఖ్యలో యాచక వృత్తిలో ఉన్నారని జీషన్ వివరించారు. ఆర్థిక వ్యవస్థ కుదేలై ఇప్పటికే సంక్షోభం ఎదుర్కొంటున్న పాకిస్తాన్‌కు మధ్య ప్రాచ్య దేశాల్లో తమ పౌరులు యాచకులుగా మారడం కొత్త తలనొప్పి తెచ్చిపెడుతోంది. ఆర్థిక స్థిరత్వం సాధించేందుకు వ్యవసాయం, రియల్ ఎస్టేట్‌పై పన్నులు విధించి వృథా ఖర్చులు తగ్గించాలని పాకిస్తాన్‌ను ప్రపంచ బ్యాంక్ కోరింది.

